


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 15-04-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 211 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## స్ఫూర్తిప్రదాత

- సామాజిక న్యాయం కోసం పోరాటం సలిపిన వ్యక్తి
- అంబేద్కర్ స్మృతివనం ఆకృతి ఆవిష్కరణ
- 18 నెలల్లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుగావిస్తాం
- అంబేద్కర్ గురించి ఎన్టీఆర్ ఏనాడో చెప్పారు: చంద్రబాబు



అమరావతి : రాజ్యాంగ స్ఫూర్తికి నాంది పలికిన వ్యక్తి డా. బీఆర్ అంబేద్కర్ అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొనియాడారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా గుంటూరులోని తుళ్లూరు మండలం శాఖమూరులో నిర్మించనున్న అంబేద్కర్ స్మృతివనం ఆకృతిని ఆయన శనివారం ఆవిష్కరించారు. రూ.100 కోట్లతో 20 ఎకరాల్లో నిర్మిస్తోన్న ఆ స్మృతి వనంలో 18 నెలల్లోనే అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని సీఎం తరువాయి 2లో



# అంబేద్కర్ అందరివాడు

- ప్రజల గుండెల్లో దేవుడు అంబేద్కర్
- 65 మాస్టర్ డిగ్రీలను అభ్యసించిన మేధావి
- ఏయూలో అంబేద్కర్ 127వ జయంతి ఉత్సవాలు
- రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు

విశాఖపట్నంః భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి సిహెచ్. అయ్యన్నపాత్రుడు అన్నారు. శనివారం ఆంధ్రా యూనివర్శిటీ డాక్టర్ వైవియస్ మూర్తి ఆడిటోరియంలో జరిగిన అంబేద్కర్ 127వ జయంతోత్సవాలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరైనారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంబేద్కర్ ఒక కులాని, మతానికి, వర్గానికి చెందిన వాడు కాదని దేశంలోని ప్రతీ ఒక్కరి గుండెల్లో వుంటారన్నారు. ఆ రోజుల్లో ఎవ్వరూ చదవని విధంగా 65 మాస్టర్ డిగ్రీలను అభ్యసించిన మేధావి అన్నారు. అంతటి గొప్ప వ్యక్తి భారత రాజ్యాంగాన్ని రచించడం ఎంత గొప్పవిషయమో కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతి ఆయన చేసిన కృషి మరువరానిదన్నారు. ప్రతీ ఒక్కరూ ఆయన ఆశయాల





సాధనకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం కూడా ఆయన ఆశయాలను అనుగుణంగా అనేక పథకాలను అభివృద్ధి చేసి నిమ్న జాతుల అభివృద్ధికి కృషిచేస్తోందన్నారు. ఈ పథకాలను అందరూ అందిపుచ్చుకుని వారి జాతిని, తద్వారా దేశాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంబేద్కర్ గుర్తుగా స్మృతివనాన్ని ఏర్పాటు చేసి కాంస్య విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారని పొగిడారు. ఇప్పటికే దళితవాడల అభివృద్ధి జరిగిందన్నారు.

శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచంలోనే మొదటి స్థానాన్ని పొందారని గుర్తుచేశారు. సామాజిక శక్తి, తత్వవేత్త అంబేద్కర్ అని కొనియాడారు.

శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం నేటికీ ఆదర్శప్రాయమైనదని అన్నారు. ప్రతీ యువకుడు జ్ఞానాన్ని నెంపొందించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.

జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ లాలం భవాని భాస్కర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. తరువాయి 2లో

## ఆరోగ్య నవభారతాన్ని నిర్మిద్దాం



### ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ : ఆరోగ్యవంతమైన, శక్తిసామర్థ్యాలు నిండిన, సంతృప్త నవ భారతాన్ని సృష్టిద్దామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం పిలుపునిచ్చారు. ఆయుష్మాన్ భారత్ యోజన పథకంలో భాగంగా తొలి ఆరోగ్య సంరక్షణ, వెల్‌నెస్ సెంటర్‌ను ఆయన ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో తరువాయి 2లో

## ఇలాంటి పథకాలు గుజరాత్‌లో కూడా లేవు

- భవిష్యత్‌ను మార్చేది విద్య ఒక్కటే
- ఏస్సీ వ్యాపారవేత్తలకు అవార్డుల ప్రదానోత్సవం
- తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ హాజరు

హైదరాబాద్: అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని రవీంద్ర భారతిలో ఎస్సీ వ్యాపార వేత్తలకు అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలగాణ రాష్ట్ర ఐటీ, తరువాయి 2లో



## అంబేద్కర్‌కు ఘన నివాళి

హైదరాబాద్ : డా. బి. ఆర్. అంబేద్కర్ 127వ జయంతి సందర్భంగా అసెంబ్లీ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి శాసన మండలి ఛైర్మన్ స్వామిగౌడ్ ,డిప్యూటీ ఛైర్మన్ నేతి విద్యాసాగర్ ,అసెంబ్లీ స్పీకర్ మధుసూదనాచారి, డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ ,మండలి చీఫ్ విప్ పాతూరి సుధాకర్ రెడ్డి ఇతర ప్రముఖులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్వామి గౌడ్ మాట్లాడుతూ...అంబేద్కర్‌ను అందరివాడిగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఆయనను గుర్తు చేసుకోవడం అంటే ఆయన ఆశయాలను కోనసాగించడమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన ఆశయాలను తరువాయి 2లో




# పుట్టినరోజే బాబు నిరాహార దీక్ష

- నమ్మకద్రోహం, కుట్ర నుంచి దేశాన్ని కాపాడుతా
- 30న తిరుపతిలో భారీ బహిరంగ సభ
- హక్కుల సాధనలో రాజీపడేది లేదు

గుంటూరు: రాష్ట్ర సమస్యలు, కేంద్ర వైఖరికి నిరసనగా నిరాహార దీక్ష చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ హక్కుల సాధనలో రాజీపడబోమని స్పష్టంచేశారు. విభజన హామీల సాధన కోసం ఈ నెల 20న తన జన్మదినం రోజే నిరాహార దీక్ష చేస్తానని వెల్లడించారు. నమ్మక ద్రోహం, కుట్రల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో ఈ నెల 30న తిరుపతిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా గుంటూరు జిల్లాలోని తుల్లూరు మండలం శాఖమూరులో రూ.100 కోట్లతో 20 ఎకరాల్లో నిర్మించబోయే అంబేద్కర్ స్మృతివనం ఆకృతిని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఆయన మాట్లాడారు. హేతుబద్ధత లేని విభజనతో తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ విషయంలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోన్న తీరును, ప్రతిపక్షాల వ్యవహార శైలిని ఈ సందర్భంగా సీఎం ఎండగట్టారు. వచ్చే ఎన్నికల్లో 25 మంది ఎంపీలను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రేపు ఢిల్లీని శాసించబోయేది తెదేపానే అన్నారు. తాను పోరాడుతున్నది కేంద్రంపైన, నరేంద్ర మోదీపైన అన్నారు. ఒకప్పుడు కేంద్రంలో చక్రం తిప్పామని, భవిష్యత్తులోనూ చక్రం తిప్పుతామని అన్నారు. తాను ఈ నెలలోనే పుట్టానని, ఏప్రిల్ 20న ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరాహార దీక్ష చేయాలనుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రధాని మోదీ కూడా మొన్న పార్లమెంట్ జరగలేదని నిరాహార దీక్ష చేశారన్నారు. పార్లమెంట్ జరగపోవడానికి కారణం కేంద్ర ప్రభుత్వం కాదా? అని ప్రశ్నించారు. నిరాహార దీక్షతో కేంద్రానికి తన నిరసన తెలియజేస్తానన్నారు. తరువాయి 2లో




## మహిళలపై జరుగుతోన్న దారుణాలు
# క్షమార్హం కాదు



- మహిళా రక్షణకు బలమైన చట్టం తేవాలి
- శ్రీరెడ్డి వ్యవహారంపై స్పందించిన పవన్

హైదరాబాద్: తెలుగు సినీ పరిశ్రమలో చర్చనీయాంశంగా మారిన శ్రీరెడ్డి వ్యవహారంపై ప్రముఖ సినీనటుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ మేరకు జనసేన మహిళా విభాగం ప్రతినిధులు, విద్యార్థులు, యువతీయువకులతో పవన్ మాట్లాడారు. కాస్టింగ్ కౌచ్ విష సంస్కృతికి బలయ్యానంటూ ఇటీవల మీడియా ముందుకు వచ్చిన శ్రీరెడ్డి బహిరంగ ప్రదర్శనలు మానుకొని, తరువాయి 2లో

# సమానత్వమే అంబేద్కర్ ఆశయం

## : రాష్ట్రమంత్రి సుజయ్‌కృష్ణ




విజయనగరం : అందరూ కుల, మత తారతమ్యాలు లేకుండా సమానత్వంతో సామాజిక న్యాయం పొందాలని సూచించిన డా.బి.ఆర్.అంబేద్కర్ అడుగు జాడలలో మనందరం నడవాలని రాష్ట్ర భూగర్భ గనులు శాఖామంత్రి ఆర్.వి.సుజయ్‌కృష్ణ రంగారావు పిలుపునిచ్చారు. సమాజంలో విద్యతోనే మన స్థాయి పెరుగుతుందన్న స్ఫూర్తిని రగిలించి విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. శనివారం స్థానిక ఆనందగజపతి ఆడిటోరియంలో డా.బి.ఆర్.అంబేద్కర్ 127వ జయంతోత్సవాలు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పండగ వాతావరణంలో అందరం కలుసుకొని ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. అట్టడుగువర్గం, పేదరికం, అప్పట్లో ఉన్న సాంఘిక దురాచారాలను ధైర్యంగా ఎదుర్కొని పట్టుదల, కృషితో అనేక ఉన్నతమైన చదువులు చదివారని, ఎన్నో పదవులను అలంకరించారన్నారు. భారత రాజ్యాంగ చైర్మన్‌గా పనిచేసి ఘనమైన రాజ్యాంగాన్ని దేశానికి అందించారన్నారు. ఇప్పటికీ అదే రాజ్యాంగం చిన్నచిన్న సవరణలు మినహా దేశంలో కొనసాగుతుందన్నారు. అంతటి మహానీయులైన అంబేద్కర్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చి అమరావతిలో అంబేద్కర్ స్మృతివనం నిర్మించుకుంటున్నామన్నారు. 20వేల మంది విద్యార్థులకు నూతనంగా పోస్ట్, ప్రీమెట్రిక్ స్కాలర్‌ష ఇప్‌లను మంజూరు చేశామన్నారు. వెయ్యి మందికి బ్యాంకు లింకేజీ రుణాలు, ఫీజు రియంబర్స్‌మెంట్, విదేశీవిద్య, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, స్కిల్ డెవలప్‌మెంట్ పథకాలను ప్రవేశపెట్టామన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ఉపయోగపడే కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. వాటిని సద్వినియోగపర్చుకోవాలన్నారు. కులమతాలు పోవాలని, సమానత్వం రావాలనే అంబేద్కర్ ఉద్దేశ్యాన్ని నెరవేర్చాలన్నారు. కేరళ రాష్ట్రంలో 12వ తరగతి వరకు కులాలు గుర్తింపు ఉండదని, పాఠశాలల్లో యూనిఫారం అమలు అంటే అందరూ సమానత్వంతో కలిసిమెలిసి ఉండాలన్నదే అర్థం అని విశ్లేషించారు. ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తోందని, సివిల్ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. అర్హులకు విద్యుత్ సౌకర్యం ఉచితంగా కల్పిస్తున్నామని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. చదువుకు ప్రాధాన్యతనివ్వాలని, ఆర్థికంగా, సామాజికంగా మార్పు రావాలంటే అందరం కలిసి సమిష్టిగా కృషి చేసి రాష్ట్రాన్ని, దేశాన్ని ముందుకు నడిపించాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ మాట్లాడుతూ డా.అంబేద్కర్ ఎన్నో డిగ్రీలను పొందారని, ఎటువంటి మౌళిక సదుపాయాలు లేని కాలంలో అట్టడుగు వర్గంలో పుట్టి అత్యంత ఉన్నత స్థానాలకు చేరుకున్నారన్నారు. అన్ని దేశాల రాజ్యాంగాలను అవగతం చేసుకొని అందులో మంచి విధానాలను తీసుకొని మన రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు సమానమేనని, వారిలో అసమానతలు ఉండకూడదని, సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన గొప్ప దార్శనికుడుగా అంబేద్కర్‌ను అభివర్ణించారు.

దేశంలో అందరూ సమానమేనని, అందరికి మాట్లాడే స్వేచ్ఛ ఉందని అంబేద్కర్ పొందుపర్చిన రాజ్యాంగంలో 14, 19 ఆర్టికల్స్ స్పష్టం చేస్తున్నాయన్నారు. అదేవిధంగా దేశంలో రిజర్వేషన్ పాలసీ, ఎన్నికలు నిర్వహణ, స్వయం ప్రతిపత్తిగల న్యాయవ్యవస్థ, ఓటుహక్కు తదితర అంశాలకు ప్రాధాన్యతనిచ్చారన్నారను. ఈ సందర్భంగా పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మీసాల గీత, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కొయ్యాన శ్రీవాణి, జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ బలగం కృష్ణమూర్తి, మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రసాదుల రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు బొద్దల నర్సింగరావు, సంయుక్త కలెక్టర్-2 కె.నాగేశ్వరరావు, జిల్లా రెవిన్యూ అధికారి ఆర్.ఎస్.రాజ్‌కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు సునీల్‌రాజ్‌కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఇడి ఎం.రాజు, పలువురు జిల్లా అధికారులు, టిడిపి అధ్యక్షులు మహంతి చిన్నంనాయుడు, ఐవిపి రాజు, దళిత సంఘాల నాయకులు గోకులదాస్, గంధ్రేటి సత్యనారాయణ, చింతల అప్పారావు, ఆదాడ మోహనరావు, పలు సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజ్ఞశాలి...అంబేద్కర్ ..

## : ఎస్పీ జి.పాలరాజు



విజయనగరం : డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 127వ జయింతిని జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ జి. పాలరాజు ముఖ్య అతిధిగా హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డా. బిఆర్ అంబేద్కరు బహుముఖ ప్రజ్ఞాశాలి అని, గొప్ప దార్శనీయుడు, తత్వవేత్తగాను, స్వతంత్ర భారతంలో తొలి న్యాయ శాఖామంత్రిగాను, ధర్మశాస్త్ర కోవిదుడు, గొప్ప సంఘ సంస్కర్తగా కీర్తింపబడ్డారన్నారు.

భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ ఎనలేని పాత్ర పోషించారన్నారు.

అటువంటి మహనీయుని 127వ జయింతిని నిర్వహించుకోవడం, భారతావనికి ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకోవడం, స్మరించుకోవడం మనందరి బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అట్టాడ వెంకట రమణ, ఎఆర్ డిఎస్పీ ఎ. హనుమంతు, విజయనగరం ట్రాఫిక్ డిఎస్పీ ఎల్. రాజేశ్వర రావు, మహిళా పిఎస్ డిఎస్పీ కె. కుమార స్వామి పాల్గొని అంబేద్కర్ చిత్ర పటానికి పూలును సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్‌బ్రాంచ్ సిఐలు వైవి శేషు, జి. రామకృష్ణ, సుభద్రమ్మ, ఆర్ఐలు శ్రీహరి, గురునాధ రావు, రామకృష్ణ, రమేష్, శంకర్రావు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారం పెనుగులాటలో.. ప్రత్యేక హోదా పోరాటం:

## లోక్‌పత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ ఆరోపణ



విజయనగరం : అధికారం కోసం ప్రధాన పార్టీలు పెనుగులాడుతూ రాష్ట్ర ప్రత్యేకహోదాను వాడుకుంటున్నారని అన్ని పార్టీలు ఒక వేదికపైకి వచ్చి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని లోక్‌పత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాజ్జీ పిలుపునిచ్చారు. అంబేద్కర్ 127వ జయంతి సందర్భంగా స్థానిక మమూరి కూడలిలో దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయి 46 నెలలు కావస్తున్నా ఎక్కడ సమస్యలు అక్కడే వున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కులాధిపత్యాలువ్యక్తిగత పాపులారిటీతో పార్టీలు పాకులాడుతున్నాయని దుయ్యబెట్టారు. 5 కోట్ల మంది ఆంధ్రులకు ద్రోహం చేయవద్దని హితవు పలికారు. దీక్షలో ప్రసిద్ధ సినీ హీరో శివాజీ పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. తదుపరి కాంగ్రెస్ పార్టీ నాయకులు యడ్ల ఆదిరాజు, రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు విభజన హామీలు కూడా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోర్తూ రాష్ట్ర లోక్‌సత్తా పార్టీ అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ చేస్తున్న నిరాహారదీక్ష శిభిరాన్ని శనివారము వైకాపా ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్రస్వామి, వైసిపి జిల్లా రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను), విజయనగరం పార్లమెంటు నియోజక వర్గం పార్టీ అధ్యక్షులు బెల్లాన చంద్రశేఖర్, మార్క్‌ఫెడ్ డైరెక్టరు కె.వి.సూర్య నారాయణరాజు, రాష్ట్ర వైకాపా యువజన ప్రధాన కార్యదర్శి అవనాపు విజయ్‌లు దీక్షా శిభిరాన్ని సందర్శించి తమ సంఘీబావాన్ని తెలియజేస్తూ.. వీరభద్రస్వామి, మజ్జి శ్రీనివాసరావు, బెల్లాన చంద్రశేఖర్‌లు మాట్లాడారు.''ప్రజల ఆకాంక్షయైన ప్రత్యేక హోదా సాధనకు లోక్ సత్తా చేస్తున్న పోరాటం అభినందనీయమని, తమ పార్టీ అధినేత వై.యస్.జగన్ మోహన్‌రెడ్డి గత నాలుగేళ్లుగా ప్రత్యేకహోదా, విభజన హామీలు కొరకు అలుపెరగని పోరాటం చేస్తున్నారన్నారు.

## దారిచూపిన దార్శనికుడు అంబేద్కర్

### జిల్లా గ్రంథాలయ సంఘంచైర్మన్ బొద్దుల నరసింగరావు

విజయనగరం : దారిచూపిన దార్శనికుడు, మానవత్వపు శిఖరంపై మెరిసిన మణిదీపం అంబేద్కర్ అని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బొద్దుల నరసింగరావు అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఎలయన్స్‌క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 105 ఆధ్వర్యంలో గీతాంజలి పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, స్ఫూర్తి ప్రదాత అయిన అంబేద్కర్‌ను నేటియువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్, కేబినెట్ సెక్రటరీ పిన్నింటి సూర్యనారాయణ, 28వ వార్డు కౌన్సిలర్ పిన్నింటి కళావతి, గిరిజా ప్రసన్న, సుభద్రాదేవి, హిమబిందు, పాఠశాల కరస్పాండెంట్ ఎ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న

## ప్రభుత్వాలకు అంతం తప్పదు

### ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం : రాజ్యాంగ ఉల్లంఘన చేస్తూ, తూట్లు పొడుస్తున్న నేటి ప్రభుత్వాలకు అంతం కావాలని కోలగట్ల అన్నారు. శనివారం ఉదయం బాలాజీ జంక్షన్ వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయనగరం నియోజకవర్గం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొని పాలాభిషేకం చేసి, చంద్రబాబునాయుడు దుర్మార్గపాలనపై రాజ్యాంగ ఉల్లంఘనపై ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని అంబేద్కర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ ఒక పార్టీలో ఎమ్మెల్యేగా గెలుపొంది వేరొక పార్టీలో మంత్రులుగా నియమించడం సిగ్గుచేటన్నారు. సోము రామకోటేశ్వరరావు, రొంగలి పోతన్నలు మాట్లాడుతూ బాబా సహెబ్ భారతదేశానికి ఒక మంచి రాజ్యాంగం కానుకగా ఇచ్చారని, పౌరులకు అన్ని రకాలైన హక్కులు కల్పించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఆశపువేణు, మండల పార్టీ అధ్యక్షులు నడిపేన శ్రీనివాసరావు, సీనియర్ కౌన్సిలర్ ఎస్‌వివి రాజేష్, నాయకులు యడ్ల రమణమూర్తి, బొద్దాన అప్పారావు, సంగంరెడ్డి బంగారునాయుడు, అవనపు విజయ్, మారం బాలబ్రహ్మారెడ్డి, రొంగలి పోతన్న, బోడసింగి ఈశ్వరరావు, కేశవ పొట్నూరు, మారాజు శ్రీను, బొద్దూరు లక్ష్మణరావు, పట్నాల పైడిరాజు, అల్తి చిట్టిబాబు, తాలపూడి గణేస్, గాదం మురళి, కొండకరకాం రాంబాబు, మొయిద ఆదిబాబు, జామి గురునాధ్, కోసల నారాయణరావు, వేముల అశోక్, గోవింద్, వి.టి.అగ్రహారం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ పాలకమండలి చైర్మన్‌గా పుట్టా సుధాకర్‌యాదవ్ నియామకం

విజయనగరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బి.సి లకు విలువనిస్తూ టీటీడీ పాలకమండలి చైర్మన్‌గా పుట్టా సుధాకర్‌యాదవ్‌ను నియమించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాలకు సమప్రాధాన్యత ఇస్తుందనటానికి ఇదే నిదర్శనమని దీని పై బి.సి వర్గాలు సంతృప్తి వ్యక్తం చేసి అభినందనలు తెలిపాయి. ఇతర పార్టీలు, కొందరు వ్యక్తులు బి.సి లకు వస్తున్న అవకాశాలు చూడలేక కార్యకర్తల పిలుపుమేరకు ఎడ్ల పందాలకు ముఖ్యఅతిథిగా హాజరైన విషయాన్ని పట్టుకొని అన్యమత ప్రచారంలో పాల్గొన్నారని హిందువు కాదు అని ప్రచారం చేయడం, చేయిస్తుండడం సమంజసం కాదని విమర్శించటం శోచనీయం. సుధాకర్‌యాదవ్, స్వయంగా మరియు టిటిడి బోర్డు మెంబర్‌గా ప్రభుత్వపరంగా కూడా చాలా దేవాలయాల నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసిన సంగతి వారు తెలుసుకోవాలని గుర్తుచేశారు.

మొదటి పేజీ తరువాయి

## స్ఫూర్తిప్రదాత

వెల్లడించారు. తనకు రాజ్యాంగ నిర్మాత అంబేద్కరే స్ఫూర్తి అని తెదేపా స్థాపించినప్పుడే ఎన్టీఆర్ చెప్పారని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. అంబేద్కర్ మహాశయుడి ఆశయాలను తూ.చ తప్పకుండా ఎన్టీఆర్ అమలు చేశారన్నారు. సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన వ్యక్తులు జగ్జీవన్‌రామ్, జ్యోతీరావు పూలే, అంబేద్కర్ అని వివరించారు. రాజ్యాంగం ఎంత మంచిదైనా.. దాన్ని అమలు చేసే వారి చిత్తశుద్ధిపైనే ఆధారపడి ఉంటుందని అంబేద్కర్ ఆనాడే స్పష్టం చేశారని సీఎం అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో పేదవాళ్లు ఎక్కువమంది ఉన్నారని.. రాష్ట్రంలో వెనకబడిన వర్గాలకు అండగా ఉంటోంది తెదేపానేనని అన్నారు. అన్ని వర్గాల నుంచి నాయకత్వం రావాలని ఆకాంక్షించారు. పేదల కోసమే తమ ప్రభుత్వం పనిచేస్తోందన్న చంద్రబాబు.. ఇంటికి పెద్దకొడుకుగా ఉంటానని చెప్పానని.. అదే మాటపై నిలబడ్డానన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా ఫర్వాలేదు.. పేదవాళ్లకు భరోసాగా నిలుస్తామని పునరుద్ఘాటించారు. పేదరికం లేని సమాజ స్థాపనకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. పెళ్లి కానుక ద్వారా పేద పిల్లలకు పెళ్లి చేసే బాధ్యతను తీసుకున్నానన్నారు. పేదవాళ్లకు 75 యూనిట్ల వరకు విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేస్తున్నట్టు చెప్పారు.

అంబేద్కర్ గొప్పతనం ప్రపంచానికి చాటుతాం..

అంబేద్కర్‌గొప్పతనాన్ని ప్రపంచానికి చాటేలా 125 అడుగుల విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా చంద్రబాబు వెల్లడించారు. దళితులకు తొలిసారిగా పక్కాఇళ్లు కట్టించిన ఘనత తమ పార్టీకే దక్కుతుందన్నారు. కేఆర్‌నారాయణన్‌ను రాష్ట్రపతి చేయడంలోనూ ఆనాడు చొరవచూపామని, దళితులను చైతన్యవంతం చేసేందుకు, రాజకీయంగా బలోపేతం చేసేందుకు తాము కృషిచేస్తున్నామని చంద్రబాబు అన్నారు.

## అంబేద్కర్ అందరివాడు

అంబేద్కర్ జయంతోత్సవాలు దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించుకోవడం మన భారతీయులందరికీ గర్వించదగ్గ విషయమన్నారు. సమాజంలో స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సమానత్వం కలిగి వుండాలంటే విద్య ముఖ్యమన్నారు. ఇన్‌చార్జి కలక్టర్ జి. సృజన మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ఇచ్చిన సందేశాన్ని పట్టుదలను, మానసిక స్థైర్యాన్ని ప్రతీ ఒక్కరూ నేర్చుకోవాలన్నారు. నిబద్ధత ఉంటే సాధ్యం కానిది ఏదీ లేదని ఆయన నిరూపించారన్నారు. దళిత సంఘ నాయకులు రాఘవేంద్రరావు, కల్యాణరావు, విజయకుమార్, కొప్పల వెంకట్రావు, ఆంధ్రా యూనివర్శిటీ బిటెక్ విద్యార్థిని మోనిక తదితరులు ప్రసంగించారు. కార్యక్రమానంతరం ఎస్‌సి కార్పొరేషన్, జివిఎంసి యూసిడి విభాగం, మెప్మా, గృహ నిర్మాణ శాఖకు సంబంధించి 801 లబ్ధిదారులకు 445.60 లక్షల విలువగల ఆస్తులను మంత్రి పంపిణీ చేశారు. జయంతోత్సవాలలో భాగంగా జిల్లాలోగల సాంఘిక సంక్షేమ పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి కమిషనర్ హరినారాయణన్, జాయింట్ కలక్టర్ 2 డా. సిరి, డిడి సాంఘిక సంక్షేమ శాఖ రమణమూర్తి, ఇడి ఎస్‌సి కార్పొరేషన్ మహాలక్ష్మి, యూసిడి పిడి శ్రీనివాసన్, మెప్మా పిడి వాణి కృష్ణ, బైపా అరుణ్ కుమార్, జిల్లా అధికారులు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్య నవభారతాన్ని నిర్మిద్దాం

ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ పథకం కేవలం ఓ సేవను అందజేయడానికి పరిమితం కాదన్నారు. మనమంతా కలిసి ఆరోగ్యవంతమైన, శక్తిసామర్థ్యాలు నిండిన, సంతృప్త నవ భారతాన్ని సృష్టించేవిధంగా ప్రజల భాగస్వామ్యాన్ని ప్రేరేపిస్తుందని చెప్పారు. ఆయుష్మాన్ భారత్ యోజనను జాతీయ ఆరోగ్య సంరక్షణ పథకం అని కూడా అంటారు. సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను ప్రజల చెంతకు తీసుకెళ్ళడమే దీని లక్ష్యం. ఈ పథకంలో భాగంగా హెల్త్, వెల్‌నెస్ సెంటర్ల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తారు. దేశంలోని 40 శాతం జనాభాకు బీమా సదుపాయం అందుబాటులోకి తేవాలన్నది ఈ పథకం లక్ష్యాల్లో మరొకటి. నిపుణులుగల ఆసుపత్రుల్లో ఆరోగ్య సేవలను కూడా ఈ పథకం క్రింద అందజేస్తారు. ఒక్కో కుటుంబానికి సంవత్సరానికి రూ.5 లక్షల బీమా సదుపాయం లభిస్తుంది. దాదాపు 10 కోట్ల పేద కుటుంబాలకు ఈ పథకం వర్తించే అవకాశం ఉంది.

## ఇలాంటి పథకాలు గుజరాత్‌లో కూడా లేవు

పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పారిశ్రామికీకరణలో గుజరాత్‌ను ఆదర్శంగా చెబుతుంటారు. మోదీ నినాదం సబ్‌కా సాత్.. సబ్‌కా వికాస్. కానీ దళితుల అభివృద్ధి కోసం తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు గుజరాత్‌లో కూడా లేవు. దేశంలో ఎక్కడా లేని విధంగా శిక్షణ ఇచ్చి దళిత, గిరిజన గుత్తేదారులను పోత్రహిస్తున్నాం. ఇప్పటికే 80 మందికి శిక్షణ ఇచ్చాం.. వారిలో 40 మంది ప్రభుత్వ కాంట్రాక్టులు, 20 మంది ప్రైవేటు కాంట్రాక్టులు చేస్తున్నారు. ఎస్సీలకు తెలంగాణలో దక్కిన ప్రోత్సాహం దేశంలో మరెక్కడా దక్కటం లేదు. దళితులకు బిజినెస్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయమని కోరారు.. తప్పకుండా ఏర్పాటు చేస్తాం. సూక్ష్మ, చిన్న పరిశ్రమలు ఎన్‌పీఏ బారిన పడకుండా పరిష్కారం చూపిస్తాం. రూ.50 కోట్ల కార్పస్ ఫండ్‌తో మూతపడే స్థితిలో ఉన్న కంపెనీలను ఆదుకుంటున్నాం. ఇప్పటికే 23 పరిశ్రమలకు బాసటగా నిలిచి అవి మూతపడకుండా చూశాం. మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలకు ప్రత్యేక ప్రోత్సాహం ఇస్తాం. భవిష్యత్‌లో ఉన్నవాడు, లేనివాడు అనే రెండే కులాలు ఉంటాయి. ఏ కులంలోనైనా పిల్లల భవిష్యత్‌ను మార్చేది విద్య ఒక్కటే. అంబేద్కర్ విదేశీ విద్యాపథకం కింద రూ.20లక్షలు ఆర్థికసాయం చేస్తున్నాం. ఒక్కో విద్యార్థి మీద ప్రభుత్వం రూ.1.20లక్షలు ఖర్చు చేస్తోంది. అన్ని వర్గాల పిల్లల కోసం, ఆంగ్ల విద్య కోసం 700 గురుకులాలు ఏర్పాటు చేశాం అని కేటీఆర్ వివరించారు. కార్యక్రమంలో మంత్రి జగదీశ్‌రెడ్డి, పరిశ్రమలశాఖ కార్యదర్శి జయేశ్‌రంజన్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి

కొనసాగిస్తుందన్నారు. శాసనసభ స్పీకర్ మధుసుదనాచారి మాట్లాడుతూ....అంబేద్కర్ ఆలోచన విధానం మన అందరికి ఆదర్శనీయమన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ పరంగా కల్పించిన వెసులుబాటు వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పునరుద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోంది అంటే ఆయన ఆశయాల ఫలితమేనన్నారు.

## పుట్టిన రోజే బాబు నిరాహార దీక్ష

అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నాలుగేళ్ల కంటే ముందు ప్రధాని అభ్యర్థిగా ఉన్న మోదీ ఏడుకొండల వెంకన్న సాక్షిగా తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీలో ప్రత్యేక హోదా ఇస్తానని హామీ ఇచ్చారని చంద్రబాబు గుర్తుచేశారు. దాన్ని అమలుచేసే పరిస్థితి లేకపోవడం దారుణమన్నారు. ఆయన ఇచ్చిన హామీలను దేశానికి గుర్తుచేయాలన్నారు. హక్కుల కోసం పోరాడేందుకే ఈ నెల 30న పెద్ద మహాసభ పెడుతున్నామన్నారు. ప్రతిఒక్క ఇంట్లో దీనిపై చర్చ జరగాలని చంద్రబాబు ఆకాంక్షించారు. కానీ ప్రతిపక్ష నేతలు మాత్రం లాలూచీ రాజకీయాలు చేస్తున్నారన్నారని ముఖ్యమంత్రి మండిపడ్డారు.

## మహిళలపై జరుగుతోన్న దారుణాలు క్షమార్హం కాదు

ఆమెను మోసం చేసిన వారిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆమెకు జరిగిన అన్యాయంపై న్యాయస్థానాల్లో పోరాడాలని పవన్ సలహా ఇచ్చారు. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతోన్న దారుణాలేవీ క్షమార్హం కాదన్నారు. మహిళలకు ఇలాంటి వాటి నుంచి రక్షణ కల్పించేలా బలమైన చట్టాలు చేయాల్సిన అవసరం ఉందని పవన్ అభిప్రాయపడ్డారు.

ఆడపిల్లలను వేధిస్తే బహిరంగంగా శిక్షించాలి

ఆడపిల్లల జోలికి వెళ్తే.. బహిరంగంగా వారి తోలు తీయాలని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ అన్నారు. జమ్ముకశ్మీర్‌లోని కథువాలో ఎనిమిదేళ్ల బాలికపై మృగాల సామూహిక అత్యాచారం, హత్య తన హృదయాన్ని ద్రవింపజేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కథువా ఘటన మెదటిది కాదు. మన వ్యవస్థలో ఓ దుర్ఘటన జరిగితే కానీ చలనం రాదు. నిర్భయ చట్టం కూడా దిల్లీలో అత్యాచార ఘటన జరిగిన తర్వాతే వచ్చింది. తమ కళ్ల ముందు జరిగితేనే ఎంపీలు స్పందిస్తారా? ఆడ పిల్లల్ని వేధించే ఈవ్ టీజర్లు, అత్యాచారానికి ఒడిగట్టే వాళ్లని బహిరంగంగా శిక్షించాలి. అప్పుడే అందరికీ భయం పుడుతుంది. సింగపూర్ తరహాలో శిక్షలు అమలు చేయాలి. సినిమాల ప్రభావంతో మహిళలపై వేధింపులు, అఘాయిత్యాలు పెరిగాయి అంటుంటారు. కథువాలో చిన్నారిపై అత్యాచారం, హత్యకి సినిమాలు, కళలు ప్రేరేపించాయా? మనిషిలో పశువాంఛతో జరుగుతున్న ఘటనలు ఇవి. పశువుకైనా ప్రకృతి నియమం ఉంటుందేమో.. మానవ మృగాలకి ఏమీ ఉండటం లేదు. ఓ తమ్ముడిగా, అన్నగా ఆడపిల్లలు బయటికి వెళ్తే వేధింపుల నుంచి రక్షించుకోవడం ఎంత కష్టమో నాకు తెలుసు. ఆడపిల్లలు బయటికి వెళ్తే తిరిగి వచ్చే వరకూ ఇంట్లో కన్నవాళ్లు భయపడుతూ ఉండే పరిస్థితులు వచ్చాయి. కొన్నాళ్ల కిందట ఓ షూటింగ్‌కు వెళ్లినప్పుడు 200 మంది యూనిట్ సభ్యులు ఉండగానే కొంతమంది బయటి వాళ్లు వచ్చి.. సినిమాకి సంబంధించిన ఆడపిల్లల్ని వేధించారు. వాళ్ల నుంచి కాపాడేందుకు నేను కర్ర పట్టుకోవాల్సి వచ్చింది. 2004లో ఎన్జీవో నిర్వాహకురాలు సునీతా కృష్ణన్ నన్ను కలిసి యువతులపై జరుగుతున్న దాడులు, ఆకృత్యాలను వివరించారు. నా సహాయం అందించాను. జనసేన తరఫున కథువా ఘటనని ఖండిస్తూ శనివారం రోజు నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద మౌన ప్రదర్శన చేపట్టారు. జనసేన తరఫున ఆడపిల్లల్ని రక్షించుకునేందుకు కఠినమైన శిక్షలు పడేలా చట్టాలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. చట్టం బలహీనుల విషయంలో బలంగా, బలవంతుల విషయంలో బలహీనంగా పనిచేస్తోంది. ఈ విధానంలో మార్పు వచ్చేలా పోరాడతాం. ప్రసార మాధ్యమాలు ఇలాంటి దుర్ఘటనలు చోటు చేసుకున్నప్పుడు సంచలనాత్మకంగా కాకుండా సామాజిక చైతన్యం వచ్చేలా ముందుకు వెళ్లాలి అని పవన్ కోరారు.

# స్మార్ట్ ఫిష్‌మార్కెట్లతో మత్స్యకారుల జీవితాల్లో కొత్తవెలుగులు

ఆర్థికంగా బలపడతారు
నాణ్యత, శుభ్రతకు అధిక ప్రాధాన్యం
ఎక్కువ మందికి జీవనోపాధి
ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



విశాఖపట్నం: స్మార్ట్ ఫిష్ మార్కెట్లతో మత్స్యకారుల జీవితాల్లో కొత్త వెలుగులు వస్తాయని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. శనివారం 26వ వార్డు ప్రసాద్ గార్డెన్స్‌లో 8 లక్షల రూపాయలతో చేపట్టనున్న ఫిష్ మార్కెట్ పనులకు ఆయన శంకుస్థాన చేశారు. ఈ సందర్భంగా గణేష్ కుమార్ మాట్లాడుతూ స్మార్ట్ ఫిష్ మార్కెట్లతో మత్స్యకారుల జీవన విధానం ఆర్థికంగా బలపడి వారి జీవన శైలి మెరుగుపడుతుందన్నారు.

అందుకే దక్షిణంలో సాధారణ ఫిష్‌మార్కెట్‌తోపాటుగా స్మార్ట్ ఫిష్ మార్కెట్ ఏర్పాటుపై దృష్టి పెట్టామన్నారు. ఎక్కువ మంది పేద మత్స్యకారులకు జీవనోపాధి కల్పించడం, ఆర్థికంగా అభివృద్ధి సాదించే దిశగా వారికి చేయూత అందించడం ఇదే ఆశయంతో విరివిగా ఫిష్ మార్కెట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మారుతున్న ప్రజల జీవన శైలిపై మత్స్యకారులు గమనించి, నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మార్కెట్ మెలకువలను ఆకలింపు చేసుకుని మార్కెట్లను విస్తరించుకోవాలన్నారు. మనతోపాటు పదిమంది పేదలకు జీవనోపాధి చూపించి కడుపునిండా అన్నం పెట్టగలిగినపుడే మానవ జన్మకు సార్థకత అన్నారు. అందరూ ఐకమత్యంతో వ్యాపారాలను అభివృద్ధి చేసుకుని కుటుంబాలతో సంతోషంగా వుండాలని ఆకాంక్షిస్తున్నట్లు వాసుపల్లి గణేష్ కుమార్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బుచ్చా రాము రెడ్డి, పిల్లి రమణ, యర్ర అప్పారావు, సూరి అప్పారావు, ఆలేటి వెంకటరావు, సింహాద్రి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ఆశాజ్యోతి డా॥ అంబేడ్కర్

## యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల ఘన నివాళి

అచ్యుతాపురం: హరిజన, గిరిజన వెనుకబడిన వర్గాల అభ్యున్నతకి కృషి చేసిన మహోన్నత వ్యక్తి డా॥ బి.ఆర్.అంబేడ్కర్ అని యలమంచిలి ఎమ్ఎల్ఏ పంచకర్ల రమేష్ బాబు అన్నారు. అంబేడ్కర్ 127వ జయంతి సందర్భంగా అచ్యుతాపురంలో ఎస్‌బిఐ ఎదురుగా ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళిలర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన హామీలు నెరవేర్చ కుండా కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. నాలుగు సంవత్సరాల వ్యవధి కావస్తున్నా ఇప్పటి వరకూ కనీసం ప్రత్యే హెూదా, విశాఖ రైల్వేజోన్, పోలవరం ప్రాజెక్ట్‌కి నిధులు, అమరావతి రాజధానికి నిధులు తదితర 19 సమస్యలు పరిష్కరించలేదని ఆయన ధ్వజమెత్తారు. ఆంధ్ర రాష్ట్ర సమస్యలు పరిష్కరించే వరకూ నిరంతరం పోరాడతామన్నారు. ఇదిలా ఉండగా విభజన హామీల అమలుకోసం నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ ర్యాలీలో పాల్గొనటానికి నియోజకవర్గం పరిధిలో అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనడం ఉద్యమానికి మరింత స్ఫూర్తినిచ్చిందని ఎమ్ఎల్ఏ పంచకర్ల అన్నారు. ఈ ఉద్యమం ఇంతటితో ఆగదని కేంద్ర ప్రభుత్వ దిగొచ్చి హామీలు నెరవేర్చే వరకూ దసల వారీ ఉద్యమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి రాజాన రమేష్ కుమార్, జెడ్‌పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, మండల టిడిపి అద్యక్షులు జనపరెడ్డి నరసింగరావు, సర్పంచ్ ద్వారపురెడ్డి వెంకటలక్ష్మి బాబ్జి, దేశంశెట్టి ఎల్లయ్యనాయుడు, లాలం నాగేశ్వర్రావు, గూడేల కనకారావు, శిరసపల్లి రమణ, మామిడి శివ అప్పారావు, గుడివాడ జయ్‌కుమార్, మేరుగు



బాపునాయుడు, దళిత సంఘ నాయకులు జువ్వాల నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

కాగా మండలంలో పలు గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్టూరులో మాజీ ఎమ్‌పిపి చేకూరి శ్రీనివాసరాజు ఆద్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం ఎస్ఐ డి.దీనబందు, కటుమూరి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక హోదాకై రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి

### అఖిలపక్ష నాయకులు పిలుపు



అచ్యుతాపురం: ప్రత్యేక హెూదా, విభజనచట్టంలో హామీలు, విశాఖ రైల్వే జోన్ సాదనకై అఖిలపక్ష పార్టీల ఆద్వర్యంలో ఈ నెల 16న తలపెట్టిన రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని అఖిలపక్ష నాయకుల ప్రతినిధులు పిలుపునిచ్చారు. శనివారం రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా మండల కేంద్రమైన అచ్యుతాపురంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా ఇస్తామని చెప్పి నేడు మాటమార్చి మొండి చేయి చూపించిందన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యే హెూదా, విభజనచట్టంలోని హామీలను అమలు చేసే వరకూ పోరాడతామన్నారు. అందులో భాగంగా ఈ నెల 16న తలపెట్టిన రాష్ట్ర బంద్‌లో అన్ని వర్గాల ప్రజలందరూ, విద్యా సంస్థలు, వ్యాపార వేత్తలు, పరిశ్రమల యాజమాన్యలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు స్వచ్ఛందంగా పాల్గొని బంద్‌ను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎమ్ నాయకులు రొంగలి రాము, కర్రి అప్పారావు, కె.సోమునాయుడు, వైఎస్ఆర్‌టియుసి జిల్లా ప్రదాన కార్యదర్శి చోడిపల్లి అప్పారావు, వైసిపి నాయకులు పోలవరపు పారునాయుడు, కాంగ్రేస్ పార్టీ యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కూండ్రపు అప్పారావు, కాంగ్రేస్ పార్టీ మండల అద్యక్షులు తనకాల అనంతరావు, మండల జనసేన నాయకులు మాడెం సూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద సోమవారం "రైల్వే జోన్" కొరకు సంఘీభావ కార్యక్రమం

విశాఖలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు మరియు సీనియర్ సిటిజన్ల సంఘాలు విశాఖపట్నంలో "రైల్వేజోన్" ఏర్పడాలని గట్టిగా కోరుకుంటున్నాయని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.బి.ఆర్. ప్రసాద్ పేర్కొన్నారు. ప్రత్యేక హెూదాతో విద్యార్థులు, యువకులకు ఉద్యోగ అవకాశాలు మరియు ప్రజలకు రైల్వే ప్రయాణ అవకాశాలు పెరుగుతాయని, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లకు రైల్వే రిజర్వేషన్లలో రాయితీతో కూడిన కోటా పెరుగుతుందని అన్నారు. కావున 16, సోమవారం ఉదయం 9గం॥ల నుండి 12గం॥ల వరకు జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద "రైల్వే జోన్" కొరకు సంఘీభావ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పెన్షనర్లు, సీనియర్ సిటిజన్లు అందరూ హాజరు కావాలని కోరుతున్నామన్నారు.

# ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే అగ్ని ప్రమాదాల నివారణ సాధ్యం

## జిల్లా సహాయక అగ్నిమాపక అధికారి సురేంద్ర ఆనంద్



కంచరపాలెం : ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే అగ్ని ప్రమాదాల నివారణ సాధ్యమని కొన్ని జాగ్రత్తలు పాటిస్తే అగ్ని ప్రమాదాల బారినుండి మనకు మనం తప్పించు కునే ఆవకాశం వుందని జిల్లా సహాయక అగ్నిమాపక అదికారి సురేంద్ర ఆనంద్ అన్నారు .

ఈమేరకు జివిఎంసి 38వ వార్డు బర్మా క్యాంప్ వద్దనున్న అగ్నిమాపక కేంద్రం వద్ద శనివారం ఉదయం నిర్వహించిన అగ్ని మాపక వారోత్సవాల్లో పాల్గొన్న ఆయన ముందుగా విధి నిర్వహణలో అమరులైన అగ్నిమాపక సిబ్బందిని గుర్తు చేసుకొని అంజలి ఘటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ ముఖ్యంగా వంట ఇంట్లో, విధ్యుత్ పరికరాలు మరియు విధ్యుత్ ఉపకరణాలు ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ వాడే చోట్ల అగ్ని ప్రమాదాలు పొంచి ఉంటుందన్నారు. అదే విదంగా పడక గదిలో అజాగ్రత్తగా పెట్టిన సిగరెట్ నిమిషాల వ్యవధిలో తీవ్రమైన మంటలకు కారణం అవుతుందని సూచించారు. ఇటువంటి ప్రమాదాలు సంబవించకుండా ఉండాలంటే తగిన జాగ్రత్తలు పాటించాల్సిన బాద్యత మనపై ఉందన్నారు.

ఈ ఏడాది బారత దేశంలో జరిగిన అగ్ని ప్రమాదాల్లో 19 అగ్ని మాపక సిబ్బంది మృతి చెందారని అన్నారు . 1944 ఏప్రిల్ 14 వ తేదిన ముంబాయిలో పోర్టు స్పెక్టర్ నావ నుండి గన్ పౌడర్ అన్ లోడు చేస్తున్న సమయంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 66 మంది ఫైర్ సిబ్బందితో పాటుగా 366 స్థానిక ప్రజలు మృతి చెందిన విషయాన్ని గుర్తు చేసిన ఆయన వారి సంస్కరణార్థం అగ్ని మాపక వారోత్సవాలు జరుపుతున్నామన్నారు .

అంతకు ముందు కార్యక్రమాన్ని ప్రారంబించిన ఆయన అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరిస్తు శ్రీ విద్య ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులు నిర్వహించిన అవగాహన ర్యాలిలో పాల్గొన్నారు . కార్యక్రమంలో అగ్ని మాపక ఎస్ .ఐ సత్యరాజు , హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ , సిబ్బంది బాలకృష్ణ , రామస్వామి , శ్రీ విద్య ఇంగ్లీషు మీడియం పాఠశాల కరస్పాండెంట్ ఎల్ .త్రిమూర్తి , ఉపాధ్యాయులు గులాం , హరీష్ రావు , శంకరావు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గున్నారు .

## ధర్మశాస్త్రపండితుడు, భారత రాజ్యాంగ నిర్మాత, డా. అంబేద్కర్ జయంత్యోత్సవాలు



రాజకీయ నాయకుడు, స్వంతంత్ర భారత తొలి న్యాయ శాఖా మంత్రి, స్వాతంత్ర్యోద్యమ దళిత నాయకుడు, వృత్తి రీత్యా న్యాయవాది, ఇండియన్, భౌద్ధుడు, తత్వ శాస్త్రవేత్త, ఆంత్రోపోలజిస్ట్, చరిత్ర కారుడు, ప్రసంగికుడు, రచయిత, అర్ధశాస్త్రవేత్త, పండితుడు, సంపాదకుడు, విప్లవకారుడు, బౌద్ధ ధర్మ పునరుద్ధరణకర్త. బాల్యంలోనే అడుగడుగునా బాధలకు, అవమానాలకు గురియై, బీదరికాన్ని ఎదుర్కొంటూ స్వయంకృషితో, స్వీయప్రతిభతో స్వతంత్ర భారతదేశంలో కేంద్రమంత్రి పదవిని అలంకరించిన మహామనీషి శ్రీ బాబాసాహెబ్ అంబేద్కరి అని తెలియజేసారు. . అనంతరం పిల్లలకు, వృద్దులకు స్వీట్లు పంచిపెట్టారు . మనరాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు గారి ఆదేశాల మేరకు కప్పరాడ హైవే రోడ్ లో శ్రీ రమాబాయి ఆటో స్టాండ్ వారి అద్వర్యం లో మజ్జిగచలివేంద్రం ను ఏర్పాటు చేసారు . అనంతరం శ్రీ భీంరావ్ రాంజీ అంబేద్కర్ గారి జయంతి సందర్భం గా శ్రీ విద్య టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియు విద్యార్థులు ఏర్పాటు చేసిన క్లీన్ విశాఖ - గ్రీన్ విశాఖ ,ట్రాఫిక్ నియమ నిబంధనలు పై అవగాహనా సదస్సు లో పాల్గొన్నారు .ఈ కార్యక్రమం లో వార్డ్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు , మహిళలు ,పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కంచరపాలెంః 37 వార్డు పరిధిలో గల 27 గ్రామలలో వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గంకల అప్పారావు అద్వర్యంలో శ్రీ భీంరావ్ రాంజీ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి .వారులో గల అన్ని గ్రామాలకు పాదయాత్రగా అధ్యక్షుడు గంకల అప్పారావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు , మహిళలు ,పిల్లలు పర్యటించి భీంరావ్ రాంజీ అంబేద్కర్ చిత్ర పటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ భీంరావ్ రాంజీ అంబేద్కర్ మధ్యప్రదేశ్‌లో సైనిక స్థావరమైన మహోం అను ఊరిలో రాంజీ మలోజీ సాక్పాల్ మరియు భీమాబాయ్ దంపతుల 14వ మరియు చివరి సంతానంగా ఏప్రిల్ 14, 1891 జన్మించారు .బాబాసాహెబ్ అని ప్రసిద్ధి పొందారు. ధర్మశాస్త్రపండితుడు, భారత రాజ్యాంగ నిర్మాత,

## పార్టీ సిదంతాలమేరకు పనిచేయాలి

కంచరపాలెం: తెదేపా సిద్ధాంతాలమేరకు పనిచేయాలని టిడిపి 41 వ వార్డు అద్యక్షుడు పెంటకోట త్రినాద్ రావు కార్యకర్తలకు సూచించారు. ఈమేరకు సుబాష్ నగర్ పార్టీ కార్యాలయంలో కర్యకర్తలతో శనివారం ఉదయం సర్వసభ్య సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ప్రత్యేకాంధ్ర , విశాఖకు రైల్వే జోన్, విభజన సమస్యలుపై సీఎంకు ప్రత్యేక విజన్ ఉందన్నారు . పార్టీ అధిష్ఠానం అదేశాల మేరకు ఎటువంటి కార్యక్రమాలు చేపట్టేందుకైనా సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు . ఈ సమవేశంలో టీడీపి వార్డు నాయకులు కార్తీక్ కుట్టా , నాగల అప్పలరాజు , జి.శ్రీను , వి.రమణ , పైడి రాజు , ఎస్ .కృష్ణ , జగదీష్ తదితరులు పాల్గున్నారు .

## మాధవధారలో అంబేద్కర్ జయంతి వేడుకలు



కంచరపాలెం: జివిఎంసి 39 వ వార్డు పరిది మాధవధార ప్రాంతంలో అంబేద్కర్ జయంతి వేడుకలు మాధవధార ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు . ఈమేరకు మాధవధార ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవాల కమిటీ ఛైర్మెన్ సనపల బంగారురాజు డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు . ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ రాజ్యాంగ నిర్మాణ కర్త డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవ మరువలేనిదన్నారు . నేటి యువత ఆయనను ఆదర్శప్రాయంగా తీసుకోవాలని అన్నారు . కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు సనపల పాండురంగరావు , ఎన్ .రాము , పి.సత్యనారాయణ , కే .రాజేశ్ , పైడి ప్రతాప్ పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గున్నారు .


## దేశానికి అంబేద్కర్ సేవలు మరువరానివి



కంచరపాలెం: డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు 40 వార్డులో ఘనంగా నిర్వహించారు .ఈమేరకు అంబేద్కర్ 127 వ జయంతిని పురస్కరించుకుని బిజేపి వార్డు అద్యక్షుడు కాళ్ళ ఆదిబాబు ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఆంధ్ర కేసరి నగర్ వద్ద డాక్టర్ అంబేద్కర్ విగ్రహనికి పూల మాలలు వేసి అంజలి ఘటించారు . దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు . కార్యక్రమంలో బిజేపి బూత్ కమిటీ సభ్యులు పి.వి.ఎన్ రాజు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గున్నారు .

# భారత రాజ్యాంగ నిర్మాత, మానవతావాది డా.బి.ఆర్.అంబేద్కర్

## జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: డా.బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత, మానవతావాదిగా జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. జివియంసి యస్.సి/యస్.టి అధికారులు, సిబ్బంది, టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జి.వి.యం.సిలో నిర్వహించిన డా.బి.ఆర్.అంబేద్కర్ 127వ జయంతోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లడుతూ ఎంతో దూరదృష్టితో భారత రాజ్యాంగాన్ని రచించి సమసమాజ స్థాపనకు, అందరి హక్కులను కాపాడడానికి కృషి చేసిన మహానుభావుడుగా అభివర్ణించారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని తప్పనిసరిగా పఠించవలసి ఉంటుందని పేర్కొన్నారు. అంబేద్కర్ అనుభవించిన పేదరికం, కష్టాలు నేపధ్యంలో దేశం, దేశ ప్రజల బాగుకోసం, దళితజనోద్ధరణ కోసం చేసిన కృషిని స్మరించుకోవడమే నిజమైన నివాళిగా వెల్లడించారు. అంబేద్కర్ ఆశయాలను అందరు ఆచరించడం ద్వారా సామాజిక మార్పుకు దోహద పడుతుందని అభిప్రాయ పడ్డారు. ప్రతివ్యక్తి, ఉద్యోగి వారికి నిర్దేశించిన విధులు, కర్తవ్యాలను నిర్వర్తించడమే దేశాభివృద్ధికి చిహ్నంగా పేర్కొన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర మున్సిపల్ టీచర్స్ అసోసియేషన్ కార్యదర్శి రవిసిద్ధార్ధ అధ్యక్షతవహించారు.

కార్యక్రమంలో అదనపు కమిషనర్లు జి.వి.వి.యస్ మూర్తి, యస్.యస్ వర్మ, సకలారెడ్డి, చీఫ్ ఇంజనీర్ ఎన్.దుర్గాప్రసాద్, పి.డి యుసిడి డి.శ్రీనివాసన్, డిసిఆర్ సోమన్నారాయణ, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు, జివియంసి ఎంప్లాయిస్ మాజీ యూనియన్ అధ్యక్షులు వి.వామనరావు, ప్రస్తుత జివియంసి గుర్తింపు యూనియన్ అధ్యక్షులు యం.ఆనందరావు, పోలీస్ అసోసియేషన్ ప్రతినిధి ఎన్.కాళిదాసు, బాబురావు, డా.ఆదమ్స్, మాజీ కార్పొరేటర్ కొప్పుల వెంకటరావు తదితరులు డా.బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలను కొనియడారు. వివిధ యూనియన్ల ప్రతినిధులు, సభ్యులు హాజరైనారు. చివరగా కుమార్ వందన సమర్పణ చేశారు. తొలుత డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు.

# సమాజంలో ప్రతీ ఒక్కరూ హక్కులపై అవగహన కలిగి ఉండాలి

కంచరపాలెం: సమాజంలో ప్రతీ ఒక్కరూ తమ బాధ్యతలను గుర్తిస్తూ మానవ హక్కులపై అవగహన కలిగివుండాలని అంతర్జాతీయ మానవహక్కుల సంఘం రాష్ట్ర ఇన్ చార్జ్ కంచరాన కిరణ్ కుమార్ పెర్కొన్నారు . ఈమేరకు జివిఎంసి 39వ వార్డు పరిది తెన్నేటి నగర్, మురళీనగర్ ప్రాంతల్లో సాయి సైంతకా పౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లడుతూ . ఐక్య రాజ్య సమితి మానవ హక్కుల ప్రకటన చేసిన తరువాత స్వేచ సమానత్వం ఆత్మ గౌరవంతో పాటు అనేక రకాల హక్కులను ప్రపంచ రాజకీయాలు గుర్తించాయని తెలిపారు . ఈ హక్కుల ద్వారా మానవ జీవితంలో వివక్షలు, హింసలేని ఒక నూతన శకం ప్రారంభమైందన్నారు . ప్రతి మనిషికి మనిషిగా జీవించే హక్కును బారత రత్న డాక్టరు బి.ఆర్ .అంబేద్కర్ కల్పించారని ప్రతి ఒక్కరు అ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఎస్సి , ఎస్ .టీ , బి.సీ మైనార్టీలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించిన ఘనత అంబేద్కర్ కే దక్కుతుందన్నారు . అంతకుముందు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అంబేద్కర్ చిత్రపటానికి పులమాలలు వేసి అంజలి ఘటించారు . కార్యక్రమంలో పౌండేషన్ వ్యవస్థాపక అద్యక్షుడు కంచరాన చిన్నరాజారావు, సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గున్నారు .

# విజయభాను సంపాదకీయం

## కమ్ముకుంటున్న యుద్ధమేఘాలు

సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న సిరియాపై మళ్ళా యుద్ధ మేఘాలు కమ్ముకోవడం ఆందోళన కలిగిస్తున్నది. క్షిపణిదాడులకు సిద్ధంగా ఉండాలంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించడంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తత పెరిగిపోయింది. రష్యా తీవ్రంగా స్పందించడంతో క్షిపణి దాడి చాలా తొందరగా జరుగవచ్చు. అంత తొందరగా జరుగకపోవచ్చు అంటూ ట్రంప్ కొంత మాట మార్చారు. అయినా అమెరికా, యూరప్ దేశాల తీరునుబట్టి అవసరమైతే సిరియాపై దాడికి సిద్ధపడుతున్నాయన్న సూచనలు కనిపిస్తున్నాయి. ట్రంప్ విదేశీ పర్యటనను మానుకొని మిత్రదేశాలతో మంతనాలు జరుపుతున్నారు. బ్రిటన్ ప్రధాని థెరీసా మే అత్యవసరంగా మంత్రివర్గ సమావేశం జరిపి అవసరమైతే దాడికి ఆమోదం పొందారని తెలుస్తున్నది. సిరియాపై దాడి చేయడానికి అనువైనంత దగ్గరగా తమ జలాంతర్గాములను తరలించడానికి బ్రిటిష్ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. సిరియాకు మద్దతు ఇస్తున్న (రష్యా, ఇరాన్) దేశాలపై దాడి చేయబోమని, రసాయనిక నిలువల పైనే దాడులు సాగుతాయని ఫ్రాన్స్ రక్షణశాఖ అధికార ప్రతినిధి ప్రకటించారు. సిరియాపై క్షిపణిదాడులు సాగిస్తామన్న అమెరికా ప్రకటనకు రష్యా తీవ్రంగా స్పందించింది. సిరియాపైకి దూసుకొచ్చే క్షిపణులను తాము అడ్డుకోవడమే కాదు, ప్రయోగ వేదికలపై ప్రతిదాడులు చేస్తామని పశ్చిమాసియాలోని రష్యా దౌత్యవేత్త ఒకరు హెచ్చరించారు. అంటే క్షిపణిదాడులు సాగిస్తున్న విమానాలను కూల్చివేయడానికి, ఓడలను ధ్వంసం చేయడానికి రష్యా వెనుకాడదు. సిరియాలోని నిర్దిష్ట స్థలాలపై, పరిమిత దాడులు సాగించాలనేది నాటో దేశాల ఆలోచన కావచ్చు. కానీ ఒకసారి యుద్ధం మొదలైన తర్వాత పరిణామాలు ఎటు సాగుతాయో చెప్పడం కష్టం. రసాయనిక దాడులను అరికట్టేందుకు తాము దాడులు సాగిస్తామని అమెరికా, యూరప్ దేశాలు పైకి అంటున్నప్పటికీ, అసలు కారణం వేరే ఉంది. పశ్చిమాసియాను పూర్తిగా తమ చేతి లో పెట్టుకోవాలని నాటో దేశాలు, ఇజ్రాయెల్ ప్రయత్నిస్తున్నాయి. నాటో దేశాలు ఇరాక్‌పై దాడిచేసిన తర్వాత ఆ దేశంలో ఇరాన్ ప్రాబల్యం విస్తరించింది. ఆ తర్వాత పశ్చిమ దేశాలు సిరియా అధ్యక్షుడు అస్సాద్‌ను దించివేయాలనే పథకంలో భాగంగా ఆ దేశాన్ని యుద్ధభూమిగా మార్చాయి. కానీ చివరికి సిరియాలో రష్యాతోపాటు, ఇరాన్ ప్రాబల్యం స్థిరపడ్డది. సిరియా దక్షిణభాగంలో ప్రభుత్వ బలగాలు పాతుకపోవడం ఇజ్రాయెల్‌కు పక్కలో బల్లెంగా మారింది. సిరియా తూర్పు ప్రాం తంలో ఇరాక్ సరిహద్దు వరకు అమెరికా దళాలు పలుచగావిస్తరించిఉన్నాయి. ఈ ప్రాంతం నుంచి అమెరికా దళాలను తరిమివేయాలని ఇరాన్ భావిస్తున్నది. అటు సౌదీ అరేబియాతో యెమెన్‌లో దాడులు సాగిస్తున్న అమెరికా ఖతర్‌ను కూడా కట్టడి చేస్తున్నది. ఇటు సిరియా- ఇరాక్ ప్రాంతంలో రష్యా, ఇరాన్ ప్రాబల్యాన్ని దెబ్బకొట్టాలని భావిస్తున్నది. సిరియా అధ్యక్షుడు అస్సాద్‌ను దింపివేయాలనే అజెండాతో అమెరికా యుద్ధాన్ని ప్రారంభించింది. ఈ క్రమంలో రష్యా, ఇరాన్, టర్కీ, సౌదీ అరేబియా, ఇస్లామిక్ మిలిటెంట్లు, ఇతర తిరుగుబాటుదళాలు తలదూర్చాయి. ఎవరి అజెం డా వారిది. దాదాపు నాలుగు లక్షల మంది మరణించగా, కోటి మందికి పైగా శరణార్థులుగా మారారు. అమెరికా కొంత వెనుకకు తగ్గి, ఇస్లామిక్ మిలిటెంట్లు తోకముడిచిన తర్వాత సిరియాలో యుద్ధం తగ్గుముఖం పట్టింది. కానీ సిరియా సమాజం ఇంకా తెప్పరిల్లలేదు. ఈ దశలో అమెరికా మళ్ళా దాడులకు దిగితే పశ్చిమాసియాలో ఏయే వర్గాలు తలెత్తి పోరాటం ఏ రూపం తీసుకుంటుందో అంచనా వేయడం కష్టం. సిరియాలో అమెరికా మద్దతుగల తిరుగుబాటుదారులు క్రమంగా బలహీనపడుతున్నారు. తూర్పు ఘౌటా ప్రాంతంలోని కొంత భూభాగం ఇటీవలివరకు ఈ తిరుగుబాటుదారుల చేతిలోనే ఉంది. దాదాపు ఆరువారాల పాటు ఈ ప్రాంతంలో తీవ్ర పోరు సాగింది. వందలాది మంది మరణించారు. ప్రభుత్వ దిగ్బంధాన్ని, దాడులను భరించలేని తిరుగుబాటుదారులు రష్యాతో అంగీకారానికి వచ్చి, ఆ ప్రాంతాన్ని విడిచి వెళ్ళిపోయారు. ఈలోగా సిరియా ప్రభు త్వం ప్రజలపై రసాయనిక ఆయుధాలను ప్రయోగించిందనేది అమెరికా ఆరోపణ. ఈ దాడిలో నలభై నుంచి ఎనభై మంది వరకు మరణించారని అంటున్నారు. రసాయనిక దాడి అమెరికా జరిపించిన తంతు అని, తమ దాడికి నైతిక మద్దతు కూడగట్టుకోవడానికి ఈ ఉదంతాన్ని సృష్టించిందని రష్యా ఆరోపిస్తున్నది. రసాయనిక ఆయుధాలు ప్రయోగించింది నిజమే అయితే వాటిని కట్టడి చేయడానికి అంతర్జాతీయస్థాయిలో ప్రజాభిప్రాయాన్ని కూడగట్టాలె.

## దళితులకు రక్షణ కల్పించడం ప్రభుత్వాల బాధ్యత

### డిహెచ్‌పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అప్పలరాజు

నర్సీపట్నం : దళితులకు రక్షణ కల్పించాలని, ఇది ప్రభుత్వాల బాధ్యత అని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. డిహెచ్‌పిఎస్‌లో పెద బడ్డేపల్లి కాలనీ, అబీద్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహా లకు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.



అంబేద్కర్‌కు నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దేశంలో బిజెపి పాల నలో శాసనసభలో ఉన్నటు వంటి ఎమ్మెల్యేలే దళిత బాలికను ఆత్యాచారం చేసిన సంఘటనలో జైలు వెళ్లిన సంఘటనలు సిగ్గుచేటన్నారు. ఈ సంఘటనపై బాలిక తండ్రి పోలీసు లకు ఫిర్యాదు చేస్తే పోలీస్‌స్టేషన్‌లోనే చంపిడం మరీ ఘోరమన్నారు. దళితులందరూ ఐక్యంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ నాయకులు యాదగిరి దాసు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## భీమిలిలో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 127వ జయంతి



భీమునిపట్నం : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 127 వ జయంతి సందర్భంగా పట్టణ టి.డి.పి.ఆద్వర్యంలో బాగం గోపాలరావు అద్యక్షతన ఆయన నివాసం వద్ద వున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి గణంగా నివాళులు అర్పించారు.భీమిలి టి.డి.పి డివిజన్ అద్యక్షులు గంటా.నూకరాజు మాట్లా డుతూ జీవిత ఆశయాలను మరియు కుల మత వర్గ రహిత లందరికి ఆయన ఆదర్స ప్రాయుడని తెలియజేశారు.ఈ కార్య క్రమంలో గాడు. సన్యాసి నాయుడు, నూకాలమ్మ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కాసరపు. నాగరాజు, మాజీ కౌన్సిలర్ చురకల రమణ,కోండ్రు కృష్ణ, దాసరి.వేణుగోపాల్, పి.యోగి. మారోజు.సంజీవ్ గిడుతూరి.శ్రీనివాసరావు ,ఎస్.జోగారావు, కనకల. అప్పల నాయుడు,జి.పోలిరాజు,ఎ స్,సూర్య నారాయణ, వి.పోతురాజు. కె.అప్పన్న,వి,కోదండ కార్యకర్తలు పాల్గొన్నారు.అలాగే తగరపువలస జోన్ టి.డి.పి పార్టీ అద్యక్షులు కొప్పల రమేష్ అద్వర్యంలో ఎనిమిదో వార్డ్ శ్రీనగర్ కోలనీ లో అంబేద్కర్ జయంతి సందర్భంగా పేదలకు రొట్టె పాలు పంపిణీ చేశారు. రెండు మూడు వార్డ్ ల లో వున్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లోచిలకా నరసింగరావు, దేవుళ్ళు,రవ్వ.వెంకటరావు, సూరిబాబు ,పి.కృష్ణ,రామారావు ,కొప్పల.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.భీమిలి మండలం రేఖవానిపాలెం,అన్నవరం పంచాయతీల్లో ఎం.పి.పి.యరబాల.క్రిష్ణవేణి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి గణంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ సర్పంచ్ లు టి.డి.పి.నాయుకులు పాల్గొన్నారు.

## టీడీపీ బలోపేతానికి అందరూ కృషి చేయాలి

నాతవరం : టీడీపీ బలోపేతంకు అందరూ కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకట రమణ అన్నారు. శనివారం మర్రిపాలెం గ్రామంలో శనివారం మండల టీడీపీ అధ్యక్షులు నంది పల్లి వెంకట రమణ ఆధ్వ ర్యంలో టీడీపీ మండల సమావేశం జరిగింది.



మాట్లడుతున్న టీడీపీ నాయకులు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.

సంక్షేమ పథకాలే ఆయుధమ న్నారు. సంక్షేమ పథకా లను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు, జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లాలం అబ్బారావు, ఆసుపత్రి కమిటీ చైర్మన్ కాశపు అప్పారావు, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు నేతల విజయ్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బంగారు సూరిబాబు పాల్గొన్నారు.

## నలందానగర్‌లో డాక్టర్ బాబా సాహెబ్ బి.ర్.అంబేద్కర్ జయంతి వేడుకలు



సింహాచలం : వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ 41 వ వార్డ్ అద్యక్షలు చల్లా ఈశ్వరరావు ద్వర్యంలో చీఎ5 అనుకోని నలందానగర్ లో డాక్టర్ బాబా సాహెబ్ బి.ర్.అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి. జయంతి వేడుకలు సందర్భముగా చలివేంద్రం ఏర్పాటు చేసారు . ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిది గా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త సనపల చంద్రమౌళి పాల్గొన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ బి.ర్.అంబేద్కర్ ఫొటోకు అనంతరం పులా మాలా వవేసి నివాళులుఅర్పించారు ఈ సందర్భామముగా ఆయన మాటలాడుతూ. బి.ర్.అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణశీలో కీలకపాత్ర పోషించి దేశానికి దిశ,దశనిర్దేశశీ చేసారని కొనియాడారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్ రెడ్డి నేషనల్ హ్యూమన్ రైట్స్ కార్యవర్గ సభ్యులు , 41 వ వార్డ్ బి.సి.సెల్ ప్రెసిడెంట్ లోక్ నాద్, గోపి పాల్గొన్నారు.

## సమకవి సమయం

### 'సర్కార్ - సోగ్గాలు'

ఓరే నాయినా।
ఎక్కడ్రా మీకు చాలలేదు
దాహం-దాహం అని చస్తున్నారు.
ఎక్కడ్రా మీకు చాలలేదు
ఆకలి-ఆకలి అని చస్తున్నారు.
సర్కార్ కొలవున్నోల్లారా।
ఎక్కడ చూసినా! మీరేరా।
సమ్మెలు - నిరాహారదీక్షలు
జీతభత్యాలు చాలవని..। ...ఓరే
మీ బ్రతుకు మాడా।
మీ పొరుగు- ఇరుగోడు
ఎదుటోడు- ప్రక్కోడు
ఎలా బ్రతుకుచున్నారో। .. చూస్తున్నారురా।
అది చాలక - దొడ్డి దారిలో
మీ సంపాదనలు - చేయి చాపడాలు
మీ వెనుక ఎంత తిట్టి పోస్తున్నారో।
ఆలోసించారురా।
అటు చూడండిరా।
కొండ మీద రాళ్లు కొట్టినోళ్లను
ఒక పూట తింటే -ఒక పూట పస్తునోళ్లను
అటు చూడండిరా।
బహు అంతస్తులు నిర్మించే కూలీల,
ఆర్తనాధాలను ...।ఓరే।
అటు చూడండిరా।
క్షణం... క్షణం గండంలా గడ్పె
ఆటో కార్మికుల ఆవేదనలను
అటు చూడండిరా।
ప్రైవేట్ సంస్థలలో సగం ఆకలిలో
చస్తున్నోలను
సర్కార్ మడం త్రిప్పిన రోజువస్తే;
దిన కూలీల రేట్లు అధిక మొత్తం పెంచిన రోజువస్తే;
సర్కార్ కొలువులకు ఎగబాకర
కూలి పనులకు పోయినట్లు చేసే రోజువస్తే;
జీతభత్యాలు చాలవని... సర్కార్ కోలవోళ్లు
సమ్మెలు నిరాహారదీక్షలుండబోవు ఏరోజు
...।ఓరే।

... రచన : ఎల్ సిద్ధు
సెల్ నెం: 7702977293

## పంచాంగం

మాసం : ఛైత్ర ; తిథి : చతుర్ధశి ఉ.7.53; రేవతి రా.తె.4.00; మ.వ.3.51ల 5.28. | ఆదివారం 15-04-2018

a **మేషం** : ఇతరులకు వాహనం ఇవ్వడంవల్ల ఇబ్బందులను ఎదుర్కొంటారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తొలగిపోతాయి. వస్త్ర, బంగారం, వెండి ఫ్యాన్సీ వ్యాపారాల్లో పోటీతత్వం అధికంగా ఉంటుంది. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరగలదు. స్త్రీలు భేషజాలకు, మొహమాటాలకు పోవటం మంచిది కాదు.

b **వృషభం** : ఉద్యోగస్తులు, రాజకీయనాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. స్త్రీల ఆలోచనలు పొదుపు దిశగా కొనసాగుతాయి. దైవదీక్షలు, సేవా కార్యక్రమాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. విద్యార్థులు, ఉపాధ్యాయుల తీరును గమనించి మెలగాల్సి ఉంటుంది.

c **మిథునం** : ఉపాధ్యాయులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు.

d **కర్కాటకం** : స్త్రీలు చీటికి, మాటికి అసహనం, చికాకులు అధికమవుతాయి. అయిన వారిని, అప్తులనువిందు భోజనానికి ఆహ్వానిస్తారు. ఆకస్మిక ప్రయాణాలు వాయిదాపడతాయి. నిరుద్యోగులు ఒక ప్రకటన పట్ల ఆకర్షితులవుతారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్థిరాస్తుల కొనుగోలు యత్నాలు అనుకూలిస్తాయి.

e **సింహం** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి.

f **కన్య** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి.

g **తుల** : స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నములు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తికీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు.

h **వృశ్చికం** : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లి స్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు.

i **ధనుస్సు** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు సమర్థంగా పరిష్కరిస్తారు. ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించవలసి వస్తుంది. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి, పనివారలతో చికాకులు తప్పవు..

j **మకరం** :ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సానుకూలమవుతాయి. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి.

.k **కుంభం** : ప్రతి చిన్న విషయానికి ఇతరులపై ఆధారపడటం మంచిది కాదు. ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపిస్తుంది. భార్య, భర్తల మధ్య మనస్పర్థలు సమసిపోతాయి. వైద్యరంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. స్త్రీలకు పనివారలతో సమస్యలు తలెత్తినా నెమ్మదిగా సమసిపోతాయి.

L **మీనం** : ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బంధువులకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

## దళితులందరూ ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి

నర్సీపట్నం : దళితులందరూ ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని దళిత కులాల సంక్షేమ సేవా సంఘం నర్సీపట్నం డివిజన్ అధ్యక్షులు చిట్ల చలపతి పేర్కొన్నారు. 20 కార్లతో భారీ ర్యాలీలో నర్సీపట్నం, ఇతర మండలాల్లో నిర్వహించి విశాఖపట్నంలో సమావేశంకు హాజరవుతున్నట్లు తెలిపారు. వివిధ సంఘాల నాయకులు కలిసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నర్సీపట్నం నుంచి మర్రా నాగరాజు, మర్రా గోపి, బలిఘట్టం నుంచి ఈశ్వరరావు, బడ్డేపల్లి నుంచి యాదగిరి దాసు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అప్పలరాజు తదితరులు వీరిలో పాటు ఉండి సంఘీభావం తెలిపారు. అనంతరం అబీద్‌సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.

ఈ కార్యక్రమంలో సహదేముడు, నూకరాజు, బెల్లాల రాజు, కేవిపిఎస్ చిరంజీవి తదితరులు ప్రసంగించారు.

## ప్రత్యేక హోదా సాధనే ధ్యేయంగా రిలే దీక్షలు

యలమంచిలి రూరల్ : ప్రత్యేక హోదా సాధనే ధ్వేయంగా రిలే నిరాహారదీక్షలు సాగుతున్నాయని టీడీపీ పట్టణశాఖ అధ్యక్షులు ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. పట్టణంలో తహసీల్దార్ కార్యాయానికి ఎదురుగా ప్రధాన రోడ్డు పక్కన చేపడుతున్న రిలే దీక్షలు శనివారం నాటికి 20వ రోజుకు చేరుకున్నాయి. ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షలు 19వ రోజు నాటి కార్యక్రమంలో వివిధ వర్గాల వారు మద్దతు తెలియజేస్తున్నారు. ఈ కారక్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## అడ్డసరంలో అన్నసమారాధాన

రోలుగుంట : అడ్డసరం పంచాయతీ దిబ్బలపాలెం అంగన్వాడీ సెంటర్‌లో మేము సైతం కార్యక్రమంలో భాగంగా దిబ్బలపాలెం అంగన్వాడీ సెంటర్‌లో పిల్లలకు అన్నప్రసరణ కార్యక్రమం నిర్వహించారు. చిరుధాన్యాలు ఏర్పాటు చేసి చిరు ధాన్యాల యొక్క ప్రాముఖ్యత వివరించారు. గర్భిణీలకు ఆకుకూరలు, పాలు, గుడ్లు తీసుకోవాలని సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని అడ్డసారం పరిధిలో గల కె.అడ్డసారం, దిబ్బలపాలెం, కె.కొత్తూరు, అంగన్వాడీ టీచర్లు, కె.చంద్రవేణి, రాజేశ్వరి, రమణమ్మ, గర్భిణీలు పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

## బిజెపి పాదయాత్ర ప్రారంభం

కొయ్యూరు : 60 రోజుల పాటు పాడేరు నియోజకవర్గంలో సమస్యలను తెలుసుకొని పరిష్కారం కోసం శనివారం మంపలో అల్లూరి పార్కులో ఎమ్మెల్సీ మాధవ్ పాదయాత్ర ప్రారంభించారు. అనంతరం బహిరంగలో బిజెపి నేతలు మాట్లాడారు. మంప నుంచి చింతవానిపాలెం, పెదవలస, గూడెంకొత్తవీధి, చింతపల్లి, జి.మాడుగుల, పాడేరుకు ఈ పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత లోకులగాంధీ, సుబ్రహ్మణ్యం, ఇతర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొయ్యూరులో ఘనంగా అంబేద్కర్ జయంతి

కొయ్యూరు : భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 127వ జయంతిని గిరిజన ఉద్యోగ సంఘాలు గిరిజన సంఘం అల్లూరి యూత్ నాయకులు, మండల కేంద్రంలో జరుపుకున్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. బిజెపి ఎమ్మెల్సీ మాధవ్ ఇతర బిజపి నేతలు కూడా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆరాధ్యదేముడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం నేతలు సీదరి సన్యాసిరావు, నర్సి పాపారావు, బడుగు రమేష్, అంబటి నూకరాజు, అల్లూరి యూత్ నేతలు బల్లా ప్రసాద్, కె.శ్రీను, ఎస్.చిన్ని, గిరిజన సంఘం నేతలు ఎస్.సూరిబాబు, గోకిరి చిన్నారావు, ఇరువాడ దేముడుతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### పాఠశాల ఆవరణలో టేకు చెట్లు నరికివేతపై పోలీసులకు ఫిర్యాదు

గొలుగొండ : మండలంలో కొత్తపాలెం పాఠశాల ఆవరణలో టేకు చెట్లు నరికివేతపై పాఠశాల ప్రధానోపాధ్యాఉలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై ఎస్సై ఉమామహేశ్వరరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో కొత్తపాలెం ప్రాథమిక ఆవరణలో గత పదేళ్లుగా టేకు చెట్లు ఉంది. అదే గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్ ఆ టేకు చెట్టును తొలగించాడని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నామని ఎస్సై తెలిపారు.

## వికలాంగులకు సదరం సర్టిఫికేట్లు పంపిణీ

నర్సీపట్నం : మున్సిపాలిటీలో వికలాంగులకు నూతనంగా 168 సదరన్ సర్టిఫికేట్లు మంజూరు చేశామని నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో సదరన్ సర్టిఫికేట్లను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు మాట్లాడుతూ గతంలో సదరం సర్టిఫికేట్ల కోసం విశాఖపట్నం వెళ్లాల్సి వచ్చేదన్నారు. కానీ మంత్రి అయ్యన్న చొరవతో నర్సీపట్నంలోనే ఈ శిబిరాలు ఏర్పాటు చేసి వికలాంగులకు సర్టిఫికేట్లు అందజేస్తున్నామన్నారు. ఈ సర్టిఫికేట్ వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందటానికి తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, మున్సిపల్ కౌన్సిలర్లు చెరుకూరి సత్యనారాయణ, రెడ్డి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## అంబేద్కర్ జయంతి సందర్భంగా భీమిలి ప్రభుత్వ ఆసుపత్రిలో పాలు, బ్రెడ్లు పంపిణి



భీమునిపట్నం : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఈరోజు భీమిలి ప్రభుత్వ ఆసుపత్రిలో వై.కా.పా భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త అక్రమాని .విజయనిర్మల ఎస్ సి., విభాగం నేతలు పట్టణ ఎస్,సి సెల్ అధ్యక్షుడు పి విజయ్ లు రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో ఉప్పా డ నాగేశ్వర రావు.ఈశ్వర్ రావు ,భీమిలి రూరల్ అధ్యక్షుడు బోని బంగారు నాయడు మరియు భీమిలి పట్టణ కమిటీ నాయకులు జిల్లా కార్యదర్శి అక్కరమాని. మంగరాజు పట్టణ ప్రధాన కార్యదర్శులు పట్టణమహిళ విభాగం అధ్యక్షురాలు జీరు.సుజాత జీరు. వెంకటరెడ్డి, అల్లిపిల్లి, నర్శింగ రావు బి.సి. సెల్అధ్యక్షుడు వాసుపల్లి కొండబాబు యువ జన విభాగం అధ్యక్షుడు బిశీగిహరికిరణ్ రెడ్డి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్.ప్రభాకర్ నాయడు పట్టణ విద్యార్థి విభాగం గరికిన. వెంకట్ జగుపిల్లి ప్రసాద్ పిల్లా రాజేష్ భారతి రెడ్డి శివరెడ్డి పాల్గొన్నారు.

## నేడు పరవాడ మండల వైసీపీపార్టీ కార్యాలయం ప్రారంభం

**- ముఖ్య అతిథిగా విజయసాయిరెడ్డి హాజరు**
**- కార్యకర్తుకు సిఇసి సభ్యులు పైలా పిలుపు**

పరవాడ : మండల కేంద్రమైన పరవాడలో అన్నంరెడ్డి అధీప్‌రాజ్ సమక్షంలో వైసీపీ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారని మాజీ శాసన సభ్యులుతనయుడు, సిఇసి సభ్యులైన పైలశ్రీనువాసురావు తెలిపారు. అయన శనివారము తన స్వగ్రహంలో విజయభాను ప్రతినిధితో మాట్లడుతూ నేడు పరవాడలో వైసిపి పార్టి కార్యలయం ప్రారంభం జరుగుతుందని ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విజయసాయిరెడ్డి, వరుదు కళ్యాణి, మళ్ళవిజయప్రసాద్, గుడివాడ అమర్‌నాధ్ హాజరవుతారని అన్నారు. మండలములో గల వైసిపి నాయకులు, కార్యకర్తలు, విద్యార్ది విభాగ యువజన నాయకులు విధిగా హాజరు కావాలని అయన కోరారు.

## అనంతగిరిలో తెలుగుదేశం పార్టీ మండల సమావేశం



అనంతగిరి : మండలకేంద్రం అనంతగిరిలో శనివారం తెలుగుదేశం పార్టీ మండల సమావేశం పార్టీ అధ్యక్షుడు అంటిపర్తి బుచ్చిబాబు అధ్యక్షతన జరిగినది. ఈకార్యక్రమమునకు హాజరైన అనంతగిరి మండల అధ్యక్షురాలు గుజ్జెల పైడితల్లి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయసాధనకు అందరమూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు తెలుగుదేశం పార్టీ గెలుపునకు ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమమునకు అనంతగిరి మండలపార్టీ అద్యక్షుడు అంటిపర్తి బుజ్జి బాబు కార్యదర్శి ఆనందరావు, జిల్లా పరిషత్ ఉపాద్యక్షుడు కొట్యాడ అప్పారావు, నిర్మల కొర్రసుసీల జోగులు, శిరగం రామునాయుడు సమిర్డి దొన్ను, జన్ని అప్పారావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 127వ జయంతి సందర్భంగా

## నివాళ్లు అర్పించిన టీడీపీ నాయకులు

సింహాచలం : మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 127 వ జయంతిని పురస్కరించుకొని 72 వ వార్డ్ పరిది విజినిగిరిపాలెం లో గల అంబేద్కర్ విగ్రహానికి స్థానిక టిడిపి నాయకులు పాశర్ల ప్రసాద్ మరియు కర్రి అప్పలస్వామి వారి నాయకులు కార్యకర్తల బృందం తో అంబేద్కర్ విగ్రహనికి పులా మాలలు వేసి అంబేద్కర్ కి నివాళులు అర్పించి ఆయన మాటలు గుర్తు చేస్తూ అంబేద్కర్ రాజ్యాంగం నిర్మించటమేకాక బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతికి ఎనలేని కృషి చేసారని .నేడు వెనకబడిన వర్గాలు అన్ని రంగాల లో ముందుకు వెళ్తున్నారు అని మున్ముందు కూడా అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో వీరితో పటుగా టిడిపి నాయకుల పి వి వరహా నరసింహం లంకసత్తిబాబు మజ్జి సురిబాబు రాజనాల సత్తిబాబు పంచదార్ల శ్రీనివాస్ ఇతరనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తకోటలో ఘనంగా అంబేద్కర్ జయంతి

రావికమతం : కొత్తకోటలో అంబేద్కర్ 127వ జయంతి కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. కొత్తకోట సర్పంచ్ కోటా నీలవేణి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కోటా గోవిందరావు జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీలవేణి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యుడు పూడి అప్పారావు, ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పూడి అర్జున, గోవిందరావు, సిపిఐ నాయకులు జోగారావు, ప్రకాశరావు, మల్లేటి అప్పారావు, దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం జిల్లా కన్వీనర్ మల్లేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాశ్యప్ జూనియర్ కాలేజ్ అత్యుత్తమ ఫలితాలతో విజయభేరి




విశాఖపట్నం: శ్రీ కాశ్యప్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించి విజయభేరి మ్రోగించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీలో సిహెచ్.శశికిరణ్ (979), ఎ.తేజశ్వని (979), యం.శ్రవణ్ (977), టి.సాయి షర్మిల (977), ఎ.నందిని(973) మార్కులు సాధించారు. బైపీసీలో వందన (983), సిఫా అజీజ్ (972) మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో ఎంపీసీలో పి.యశ్వంతిక, పి.భారతీశ్రీ, వై.సాయి గాయత్రి, యషస్వినీ, డి.విలాస్ చౌదరీ, యస్.గాయత్రి, వి.పల్లవి, బైపీసీలో ఐశ్వర్య మిశ్రా, అనామిక సింగ్, టి.పూజిత, యస్.సుష్మిత, బి.వైభవి, జి.ఆశిష్, కె.శబరి గిరీష్, టి.షిహస్‌రెడ్డి, సి.హెచ్.పార్వతీ, ఎ.భవితీష్, సిహెచ్.ముఖేష్, సిహెచ్.రవికుమార్, సిహెచ్.శ్రీరామ్ సుభాష్‌లు 10/10 పాయింట్లు సాధించారు. ఎంఇసీలో బి.మౌనిక 10/10 పాయింట్లు సాధించారు.

ఎంపీసీ, బైపీసీ, ఎంఇసీ, సిఇసీ గ్రూపులతో పాటు జాతీయ మరియు రాష్ట్రీయ పోటీ పరీక్షలకు సీనియర్ అధ్యాపకులు అందించిన అత్యుత్తమ శిక్షణతో మా విద్యార్థిని విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారని సెక్రటరీ/కరస్పాండెంట్ టి.రవిశంకర్‌వర్మ తెలిపారు. ఈ విజయానికి కారకులైన కళాశాల అధ్యాపకులకు, విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

బైపీసీలో 983 మార్కులు సాధించిన వందన రాబోయే నీట్ పరీక్షలో 720 మార్కులకు గాను మంచి మార్కులు సాధించి జాతీయ స్థాయిలో మంచి కాలేజీలో సీటు పొందుతానని ఆశా భావాన్ని వ్యక్తపరిచినది. అదేవిధంగా ఎంపీసీలో 979 మార్కులు సిహెచ్.శశికిరణ్ మాట్లాడుతూ ఐఐటిలో మంచి కళాశాలలో సీటు సాధిస్తానని తన అభిప్రాయాన్ని తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.సత్యనారాయణ, అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్‌వియస్‌యన్.మూర్తి, అకడమిక్ కో ఆర్డి నేటర్ కె.వెంకటేష్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి సెంటినియల్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సహాయ కార్యక్రమాలు



భీమునిపట్నం : భీమిలి సెంటినియల్ లయన్స్ క్లబ్, సా వాకర్స్ సంయుక్తంగా ఉచిత డయాబెటిస్ స్క్రీనింగ్, కౌన్సిలింగ్ క్యాంపు పై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం సాయి సదన్ నుంచి గంటస్తంభం మీదుగా నెహ్రూ స్కూల్ వరకూ విద్యార్థులు వాకర్స్ ర్యాలీ నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి ఉచిత డయాబెటిస్ స్క్రీనింగ్, కౌన్సెలింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ లయన్ డి.ఎస్.ఎస్.వి.వర్మ,ఇంకా లయన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ డాక్టర్ పి. నగేష్, లు పాల్గొన్నారు. స్థానిక డైట్ దగ్గర వున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 127 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం సెంటినియల్ లయన్స్ క్లబ్ మరియు సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ ఆధ్వర్యంలో ఎస్.సి. బి.సి బాలురు వసతి గృహం ములకు ఎల్.ఇ.డి. టి.వి. విద్యా ర్థులకు స్టీల్ కంచాలు, ప్లేట్లు, చెప్పులు, పంపిణి చేశారు, అలాగే గవర్నమెంట్ హై స్కూల్ కోసం హెడ్మాస్టర్ కు హెచ్.పి. ప్రింటర్,అందజేశారు.అలాగే బీచ్ వద్ద సందర్శకులు కూర్చోడానికి సోఫా కుర్చీలు సుమారు ఇరవై ,మున్సిపల్ కార్యాలయం వద్ద మూడు,కోర్టు వద్ద మూడు, పోలీస్ స్టేషన్ వద్ద రెండు, ఎం. ఆర్. ఓ.కార్యాలయం వద్ద రెండు సుమారు ముప్పయి సోఫా కుర్చీలు ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో సెంటినియల్ లయన్స్ క్లబ్ ప్రతినిధి సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ అధ్యక్షులు కోటా. మల్లికార్జునరావు లో డి.ఎం.సి.హెచ్. డా.బి.రాజేంద్రప్రసాద్, పోడూరి శ్రీ నగేష్, భీమిలి సెంటినియల్ లయన్స్ క్లబ్ అద్యక్షులు జి.వాసురావు, మెంబెర్స్ బాస్కరరావు,పి.యోగి బి.బాలసుబ్ర మణ్యం ,కోటా పద్మా రాణి, ఆర్.సునీత,లావణ్య , సా వాకర్స్ కార్యదర్శి అవనాపు. అప్పలనాయుడు, బొండా. బాలాజీ,సభ్యులు ఎస్.సూర్య నారాయణ ,చాగంటి.సుబ్బారావు, శాస్త్రి దాసరి. వెంకటేష్, వార్డేన్స్ నాగార్జున్,కృష్ణారావు,హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పూడిమడకలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



అచ్యుతాపురం: మండలంలోని పూడిమడక గ్రామంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 127వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం పూడిమడక ఎస్‌సి కాలనీలో దళిత నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దళిత నాయకులు గ్రామంలో వృద్ధులకు, పిల్లలకు పండ్లు, స్వీట్లు పంచిపెట్టారు. దీంతో ఆ ప్రాంతం అంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఈరిగల అప్పారావు, రేవిడి సత్యం, రేవిడి ఆనందరావు, ఈరిగిల సంతోష్, కొనపల్లి అప్పలరాజు, కొనపల్లి రాజు, ఈరిగల ఆనంద్, రేవిడి చిన్నారావు, ఈరిగల చంటి, అధిక సంఖ్యలో యువత, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తాం

### ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు



కంచరపాలెం: : నియోజక వర్గంలో వార్డు ల వారీగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు. ఈ మేరకు జివిఎంసి 39 వ వార్డు ఆర్ .అండ్ .బి కూడలి అంబేద్కర్ నగర్ వద్ద 10 లక్షల వ్యయంతో నిర్మించిన సామాజిక భవనాన్ని శనివారం ఉదయం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ఇప్పటికే నియోజక వర్గంలో చేపట్టిన పలు అబివృది కార్యక్రమాలు పూర్తయ్యాయని అన్నారు. మరో ఏడాది కాలంలో తన పదవి కాలం పూర్తవుతుందని ఇలోపు నియోజక వర్గంలో ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఉత్తర నియోజక వర్గాన్ని ఉత్తమ నియోజక వర్గంగా తీర్చి దిద్దడమే తన లక్ష్యమన్నారు . అంతకు ముందు సామాజిక భవనాన్ని ప్రారంబించిన ఆయన అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని స్థానికంగా ఉన్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహనికి పూల మాలలు వేసి శిలా పల్కాన్ని ప్రారంబించారు. కార్యక్రమంలో జివిఎంసి ఎ .ఈ గుప్తా , ఈ .ఈ నర్సింహ మూర్తి బిజేపి 39, 40వ వార్డు అద్యక్షులు ఎస్ .రామకృష్ణ, కాళ్ళ ఆది బాబు, నగర ప్రధాన కార్యదర్శి అప్పలకొండ యాదవు, వార్డు నాయకులు బంగారురాజు, పద్మజ , అంబేద్కర్ కోలని వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కి వినతిపత్రం అందించిన వైసీపీ నేతలు వినూత్న నిరసనతో...






అనకాపల్లి : అంబేద్కర్‌కి వినతిపత్రం అంజేసి వైఎస్‌కాంగ్రెస్ పార్టీ నాయకులు విన్నూత్న నిరసన చేపట్టారు. ప్రత్యేక హెూదా కోసం ఎనిమిది రోజులుగా నెహ్రుచౌక్ జంక్షన్‌లో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షల్లో భాగంగా ముందుగా అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్రంలో దుర్మర్గపు ప్రభుత్వాన్ని శిక్షించి రాజ్యాంగాన్ని బ్రతికించి, ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుతూ ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈసందర్భం దంతులూరి దిలీప్ కుమర్ వరుదు కళ్యాణి, మందపాడి జానకిరామరాజు, సూరిశెట్టి రమణఅప్పారావు, జాజుల రమేష్, ఆళ్ల నాగేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగు దేశం కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వాలు నాలుగేళ్లుగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తీరని అన్యాయం ద్రోహం చేస్తున్నాయని, ఆవేదన వ్యక్తం చేసారు. మంచి బుద్ది ప్రసాదించాలని, అంబేద్కర్‌ను ఈ సందర్భంగా వేడుకుంటున్నట్లు చెప్పారు. ఎవరికి చెప్పుకోవాలో తెలికా అంబేద్కర్‌కి వినతిపత్రం అంద జేస్తున్నట్లు పేర్కొన్నారు. ముందుగా నిరాహారదీక్ష శిభిరంలో అంబే ద్కర్‌కి నివాళులు అర్పించారు. అనంతరం రిలే నిరాహారదీక్షను కొన సాగించారు. ఈకార్యక్రమంలో వైఎస్‌ఆర్ సిపి పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వర రావు, శ్రీధర్‌రాజు, రమేష్, గొర్లి సూరిబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రత్యేక హోదా - ఆంధ్రుల హక్కు అనే నినాదంతో 8వరోజు ఇసుకతోట వద్ద 'రిలే నిరాహారదీక్ష' 16వవార్డు నాయకులు, కార్య కర్తల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ తూర్పు నియోజక వర్గ కన్వీనర్ వంశీకృష్ణ శ్రీనివాస్ దీక్ష ప్రారంభించిన నిమ్మ రసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ప్రత్యేక హోదా 5 కోట్ల ఆంధ్రుల హక్కు అని కేంద్రం హామీ నిలబెట్టుకోవాలని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ముగడ సురేష్, పీతల మహేష్, పీతల పోలారావు, పద్మారాణి, ఈశ్వరరావు, సూరిబాబు, పైడి శ్రీను, మురళీ, మదన్, శశికళ, గోవింద్, మీరా, ఖాదర్‌బాబా, అప్పలనాయుడు, వియ్యపు అప్పారావు, రాములమ్మ, రెడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 17 నుండి 21 వరకు శ్రీ భగవద్రామానుజాచార్యులు వారి తిరునక్షత్రం

సింహాచలం: సింహాద్రి అప్పన్న ఆలయంలో శ్రీ భగవద్రామానుజాచార్యులు వారి తిరునక్షత్రం కార్యక్రమం పురస్కరించుకుని తిరునక్షత్రం రాత్రి ఆరాధన తో పాటుగా తిరునక్షత్ర సేవాకాలము ,ఉత్సవము జరుపనున్న నేపథ్యంలో 17 న సాయంత్రం 6 తరువాత దర్శనములు లభించవు 19 నుండి 21 వ తేదీ వరకు రాత్రి 7 తరువాత దర్శనములు లభించవు కనుక భక్తులు గమనించమని దేవస్థానం అధికారులు తెలిపారు.

## సబ్బవరంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు



సబ్బవరం: భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. సబ్బవరం మండలంలో వాడవాడలా డా.అంబేద్కర్ 127వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సబ్బవరం మేజర్ పంచాయితీలోని సాయినగర్ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంఆర్‌వో కార్యాలయంలో విఆర్వో సంఘం అధ్యక్షుడు ఎ.రామదాసు, అంతకాపల్లి పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ చొక్కాకుల గోవింద, ఎంపీటీసీ ముత్యాలనాయుడు, బంగారమ్మ పాలెంలో పెందుర్తి వైసీపీ ఇన్‌ఛార్జి అధీప్‌రాజ్, పెదగొల్లలపాలెం 57వవార్డులో మొల్లి ముత్యాలు అధ్యక్షతన డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మిడతాడ మహాలక్ష్మినాయుడు, గండి దేముడు, కొటాన అప్పారావు, శరగడం శంకరరావు, ప్రకాష్, బర్నికాన సాయినాధ్‌రావు, గవర శ్రీనువాసరావు, కె.శ్రీను, ఎం.అక్కుబాబు, రొంగలి దేముడు బాబు, కె.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు తెలుసుకునేందుకే దళితతేజం

### పెందుర్తి ఎమ్మెల్యే బండారు

పరవాడ:దళితుల సమస్యలు తెలుసుకునేందుకే ప్రభుత్వం దళిత తేజం కార్యక్రమాన్ని చేపట్టిందని పెందుర్తి శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తిఅన్నారు. శనివారము మండలం లోని వాడచీపురుపల్లి గ్రామంలోయస్ సికోలనీలో దళిత తేజం కార్యక్రమం నిర్వహించారు. ముందుగాఅంబేద్కర్ విగ్రహనికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్టఅబివృద్ది ఒక్కటిడిపితోనే సాద్యపడుతుందని అన్నారు.

రాష్ట్రపభుత్వముప్రవేశపెట్టిన పదకాలు అన్నింటిన లబ్దిదార్లు అందరూ సద్వినియోగముపరిచికోవాలనిఅన్నారు. అనంతరము చీరలు,దుప్పట్లుపంపిణీ చేసారు.ఈ కార్యక్రమం లో పరవాడ ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, జిల్లా ప్రాదేశిక సభ్యులు పైల జగన్నాదరావు, మాజీ ఎంపిపిమాదంశెట్టి నీలబాబు, వైస్ ఎంపిపి చింతకాయలముత్యాలుసుజాత, సర్పంచ్ రామ స్వామి, అనకాపల్లి మార్కెటింగ్ కమిటిడైరక్టర్ కూంద్రపుశ్రీరామూర్తి, మండలటిడిపిప్రదానకార్యదర్శిపైలరామ చంద్రరావు,రెడ్డిశ్రీనువాసురావు తదితరులు పాల్గొన్నారు.


# అంబేద్కర్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

## ప్రపంచ దేశాలలో అంబేద్కర్ ఒక్కరికే జయంతివేడుకలు - మంత్రి మల్లాడి



యానాం : శనివారం సాయంత్రం బెజవాడ గార్డెన్స్‌లో అగ్నికులక్షత్రియ కల్యాణమండపంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సంక్షేమసంఘం, బిసి ఐక్యవేదిక ఆద్వర్యంలో అంబేద్కర్ 127వ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల సభకు మంత్రి మల్లాడి ముఖ్యఅతిధిగి విచ్చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యద్వారా ప్రపంచ మేధావిగా ఎదిగి భారతదేశానికి ప్రపంచదేశాలు గర్వించేవిధంగా రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. నేటి తరాల ప్రజలు రాజ్యాంగం ద్వారా అనేక సదుపాయాలు పొందుతున్నారని అంబేద్కర్ చదువుకొనే రోజులలో ఇటువంటి సదుపాయాలు లేవని ఈ సదుపాయాల కల్పనకోసం ఎనో ఆటుపోటులను ఎదుర్కొని ఎన్నో ఉద్యమాల ద్వారా పోరాటాలు చేసి భవిష్యతఽ తరాలకు రాజ్యాంగలో సదుపాయాలు కల్పించిన మహనీయుడన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మహెూన్నత సేవలు అందించారన్నారు. అంబేద్కర్ ఒక దళితులకే కాదు అన్ని వర్గాల ప్రజలనాయకుడని ఆయనను స్తఫర్తిగా తీసుకొని విద్యలో రాణించి ఎదగాలన్నారు. నేటి యువత టివి ప్రభావంలో పడి వారి ఉనికిని కోల్పోతున్నారన్నారు. ఎవరైనా చదితే అది భవిష్యత్ బంగారుబాటగా ఉంటుందన్నారు. అంబేద్కరఽ సూ&ఫర్తిగా అనేక పథకాలు యానాంలో అమలుచేస్తున్నామన్నారు. ఈ సభలో విజయవాడ రైల్వే డిఎస్‌పి మొకా సత్తిబాబు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని ప్రపంచ దేశాలలో విజ్ఞాన దినంగా జరుపుకుంటున్నారని అంబేద్కర్ మూడు సంవత్సరాలలో అరవై డిగ్రీలు పొందిన ప్రపంచంలో ఒకేఒక్క వ్యక్తి ని అన్నారు. అన్నిటికంటే ముఖ్యమైనది విద్యేనన్నారు. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావుపూలే ఇద్దరు కారణజన్ములన్నారు. అట్టుడుగు వార్గల అభ్యునతికోసం కృషి చేసిన మహానాయకులన్నారు. స్వతంత్ర రాకముందు కుల వ్యవస్థ వేళ్లునానుకొని ఉండేదని మనుస&బుతి రాజ్యాంగం అమలులోఉండేదని అప్పట్లో రాజుల పరిపాలన తప్ప మిగిలినవారికి పరిపాలించే హక్కు ఉండేదకాదన్నారు. స్వతంత్ర అనంతరం అంబేద్కర్ రాజ్యాంగ రచించిన తరువాత అన్ని కులాల నాయకులకు పదవులు పొందుతున్నారన్నారు. దీనికి ప్రధాన కారకుడు అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్, పూలే అన్ని వర్గాల ప్రజలకు సేవచేసిన మహనీయులన్నారు. దేశభక్తి కలిగి జాతీయ భావం కలిగిన నాయకులన్నారు. కులవ్యవస్థ నిర్మూలనపై తమ వంతు పోరాటంచేశారన్నారు. రాజ్యాగంలో ఉన్న హక్కులను నేటి ప్రభుత్వాలు అమలుచేయకపోవడంవలనే మిగిలిన కులాలకు హక్కులు పొందే అవకాశం కలగడంలేదన్నారు. దేశంలో రాజకీయ నాయకులు ఎన్ని కుంభకోణాలు, దౌర్జన్యలు చేసినా శిక్ష పడకపోవడానికి రాజ్యకీయ నాయకుల తీరువలనే అన్నారు.

ఈ సభలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ గిడ్లచంద్రరావు, చికట్ల సత్యనారాయణ, తదితరులు ప్రసంగించారు. తొలుత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్యవిగ్రహానికి పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు, పరిపాలనాధికారి, మున్సిపల్ కమీషనజి గౌరీసరోజ, ఎస్‌పి నితిన్ గోహల్, సిఐ గిడ్ల సత్యనారాయణ, మున్సిసల్ మాజీ చైర్మన్ గిడ్ల చంద్రరావు, వైస్ చైర్మన్ పి. సూర్యప్రకాష్, మల్లాడి సత్తిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఎ సిరాజ్డీన్, వివిధ గ్రామాలపెద్దలు, యవజన సంఘ సభ్యులు ఎస్సీఎస్టీ సంక్షేమసంఘ సభ్యులు వివిధ శాఖలకు చెందిన అధికారలు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వికాసకాలనీ, మెట్టకూరు, కనకాలపేట, ఆదిఆంధ్రపేట, భీమ్‌నగర్‌లలో అంబేద్కర్ విగ్రహాలకు మంత్రి మల్లాడి నాయకులు, గ్రామ పెద్దలు నివాళులర్పించారు. దరియాలతిప్ప, దుమేటివారిపేట, అంబేద్కర్ నగర్,పరంపేట, సిద్దార్థనగర్,ద్రాక్షారం రోడ్డుమార్గంలో గల విగ్రహాలకు ఆయా గ్రామ పెద్దలు, యూనియన్ నాయకులు నివాళులర్పించారు.



పెదవాల్తేరు రైతు బజారులో క్యాబేజి సంచిలో నాగుపాము ఉండటం కలకలం సృష్టించింది. స్థానిక పెదవాల్తేరు రైతు బజారులో అరుకు నుంచి వచ్చిన క్యాబేజీ సంచిలో నాగుపాము ఉండటాన్ని గమనిం చిన రైతు వినియోగ దారుని సహాయంతో స్థానికంగా పాములు పట్టే సందీప్ అనే వ్యక్తికి ఫోన్ చేయగా సందీప్ వచ్చి దానిని చాకచక్యంగా పట్టుకోవడంతో రైతులు, వినియోగదారులు ఊపిరిపీల్చుకున్నారు.

## వాడవాడలా ఘనంగా అంబేద్కర్ జయంతి

తాళ్లరేవు: ప్రపంచ మేధావి భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండలంలోని వాడ వాడలా ఘనంగా నిర్వహించారు తాళ్ళరేవు మండలపరిషత్ కార్యా లయం అవరణలో ఎంపిపి టేకుమూడి అనంతలక్ష్మి, తహసీల్దార్ లోధాజోసఫ్, ఎంపిడిఒ సిహెచ్ చినబాబు, ఎంపి టిసిలు అధి కారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పంచా యాతీల గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు సర్పంచ్‌లు, గ్రామ పెద్దలు యువజన మహిళా సంఘ సభ్యులు పూలమాలలువేసి నివాళులర్పించారు. సొల్లంగిలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం. సూర్యనారాయణ, అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

## అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దాం

కాకినాడ:అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దామని రిజిస్ట్రేషనుల స్టాంపులు శాఖ సంయుక్త ఐజీ వి రవికుమార్ పిలుపునిచ్చారు మూల్ నివాసీ సంఘ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న మేళ్లాలో భాగంగా అంబేద్కర్127వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం అర్ధరాత్రి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు తొలుత స్థానిక ఇంద్రపాలెం వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం అర్ధరాత్రి12:30 గంటల సమయంలో సాంఘీక సంక్షేమ శాఖ ఉపసంచారకురాలు ఎం ఎస్ శోభారాణి ,మూల్ నివాసీ సంఘ ప్రతినిధి జి కుమార్ బాబులతో కలిసి కేకునుకోసి కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణసంచను కాల్చి తీన్ మార్ డప్పుల సందడితో జయంతి వేడుకలను ప్రారంభించారు

## పెద్దాపురంలో డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు




పెద్దాపురం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి మహెూత్సవాలు పెద్దాపురంలో ఘనంగా నిర్వహించబడినవి. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, హెూంమంత్రి చినరాజప్ప స్థానిక మున్సిపల్ సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ బొడ్డు భాస్కర రామారావు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు, కౌన్సిలర్లు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పలువురు పురప్రముఖులు పాల్గొన్నారు.

## తూతూ మంత్రంగా పెన్సనర్స్ మీటింగు గైరుహాజరైన ప్రెసిడెంట్

పెద్దాపురం : పెద్దాపురం పట్టణంలో 1680 మంది విశ్రాంతి ఉద్యోగులకు విశ్రాంతి భవనంలో ప్రతినెల రెండవ శనివారం నిర్వహించే సమావేశంలో ఈ నెల 14 వ తేదీన నిర్వహించిన సమావేశానికి అధ్యక్షులు ఎం. ర్యామ్‌సుధాకర్ రాకపోవడంతో విశ్రాంతి ఉద్యోగులు అసంతృప్తివ్యక్తంచేశారు. దీంతో కార్యదర్శి కె.వి.ఎస్. గోవిందరావు సమావేశాన్ని ముగించినట్లు ప్రకటించారు. దీంతో సమావేశానికి హాజరైన విశ్రాంతి ఉద్యోగులు ఎండలో నిరాశతో వెనుతిరిగారు, విశ్రాంతి ఉద్యోగులను ఈ విధంగా అవమానించడం తగదని ఆవేదన వ్యక్తంచేశారు.

## మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



అమలాపురం : జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గడియారస్తంభం సెంటర్ వద్ద ఎన్ఆర్ఐ జనసేన సైనికుల ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ చలివేంద్రాన్ని అధ్యాపకులు, సామాజికవేత్త డాక్టర్‌మధుర నరసింహమూర్తి ప్రారంభించారు. ఈ చలివేంద్రాన్ని నెల రోజుల పాటు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వేసవిలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసారు. తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ 127వ జయంతి సందర్భంగా అమలాపురం జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గడియారం స్తంభం, బుద్ధ విహార్ వద్ద అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలాంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.యస్.ప్రసాద్, సూదా చిన్న, బట్టు పండు, యర్రా నాగబాబు, చిక్కం బాలాజీ, చీకురుమిల్లి కిరణ్ కుమార్, జల్లి రాజేష్, మలక రాజేశ్వరరావు జీవన్, వాసు, వెంకటబాబ్జి, గొర్తి పవన్, తిక్కిరెడ్డి ప్రభు, సోమిశెట్టి బలరామ్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

కెరియర్ పాయింట్ ఆధ్వర్యంలో

## నేడే నిట్, ఐఐటీపై అవగాహన



విశాఖపట్నం : కెరియర్ పాయింట్ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన ఎంఆర్‌సీ కాకతీయ ఫంక్షన్ హాలులో ఐఐటీ, జేఈఈ, నీట్‌లపై విద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు సంస్థ డైరెక్టర్ ఎం. వెంకన్న తెలిపారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో శనివారం జరిగిన విలేకరల సమావేశంనలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం సాయంత్రం 5 గంటలకు జరుగుతుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. సమావేశంలో వై. వెంకన్న, కె సంపత్, యశ్వంత్, ప్రిన్సిపాల్ రవికుమార్ పాల్గొన్నారు.




ఇండియన్ ముస్లిం కౌన్సిలింగ్ ఆఫ్ విశాఖపట్నం జిల్లా పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హెూదా సాధన కోరకు, రైల్వేజోన్ సాధన కొరకు సరస్వతి పార్కునుండి ఎల్ఐసి బిల్డింగ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ 127వ జయంతి సందర్భంగా ముస్లిం సోదరులు ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హైదర్ అలీసింకా, హాజీ అహమ్మదుల్లా ఖాన్, హాజీ నూర్‌అహమ్మద్, సాదీక్‌వలీఖాన్, సయ్యద్ షెరాఫత్‌ఆలీ, ఎండి షాజ్‌హాన్, ఎండి ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా.బిఆర్.అంబేద్కర్ 127వ జయంతి వేడుకలు



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్దానిక రైల్వే స్టేషన్ రోడ్ నందు ఉన్న రావిచెట్టు సెంటర్ నందు భారత రాజ్యాంగ నిర్మాత, సృష్టి కర్త అయిన డా.బిఆర్.అంబేద్కర్ 127వ జయంతి వేడుకలు అంబరాన్ని తాకాయి. ముందుగా ఈ డా.బిఆర్. అంబేద్కర్ విగ్రహనికి స్దానిక గ్రామ సర్పంచి రాజాల.గంగాభవాని, టౌన్ టిడిపి అధ్యక్షుడు వీర్ల.సూరిబాబు అధ్యక్షతన ఆ పార్టీ నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయవరపు.భాస్కరరావు అధ్యక్షతన ఆ పార్టీ నాయకులు కూడా అంబేద్కర్ విగ్రహనికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజాల.చిట్టిబాబు, మడ్డు. వీరబాబు, మండల వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి. సత్తిబాబు, వైసిపి నేతలు శెట్టిబత్తుల.కుమార్ రాజా, బిఎస్వీ.ప్రసాద్, సరమర్ల.మధు, బత్తుల.రవికుమార్, దారా.వెంకటరమణ, అనసూరి.వెంకట్రావు, గణేశుల.బాబ్జి మరియు ఎమ్ఈవో, ఎమ్‌డివో, విఆర్వో,రవి మాష్టారు, లెక్టరర్ గిరి,రాంజీ. మరియు అంబేద్కర్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్దానిక పోలీసు స్టేషన్ నందు అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్దానిక ఎస్సై పార్దసారధి,రైటర్ వీరబ్బాయి అంబేద్కర్ యూత్ సభ్యులు ఇండుబల్లి.నూకరాజు,సత్తిబాబు,ప్రకాష్ రావులు ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు



ఆలమూరు: డాక్టర్ బిఆర్. అంబేద్కర్ 127.వ జన్మదిన వేడుకలు మండలంలో వాడ వాడలా ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా మండల కేంద్రం. ఆలమూరులో జూనియర్ సివిల్ కోర్ట్. జడ్జి. యం.సుబ్బారావు పాల్గొనగా కొత్తపేట. శాసన సభ్యులు.. చిర్ల జగ్గి రెడ్డి. మోతుకూరు..గుమ్మిలేరు. గ్రామాల్లో పాల్గొ న్నారు. అలాగే. ఆలమూరు మండల అబివృద్ధి అధికారి నాతి బుజ్జి. ఆలమూరు. పెదపళ్ల.. చొప్పెల్ల. నర్శిపూడి. గ్రామాల్లో..పాల్గొన్నారు. అనంతరరం ఎంపీడీఓ బుజ్జి జెండా ఆవిష్కరించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళ్ళు అర్పించారు.

ఈ యొక్క కార్యక్రమాలలో..చొప్పెల్ల నీటిసంఘం అధ్యక్షు డు. మెర్లగోపాల స్వామి. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు.ఆకుల రామక్రిష్ణ.. గందం వెంకన్న సర్పంచ్ ఇల్లూరి లక్ష్మీ సత్యనారాయణ, ఎంపీటీసీ ఏడిద మెహర్ ప్రసాద్,కో ఆప్షన్ మెంబర్ షేక్ అస్సాం వల్లి, జన్మభూమి కమిటీ సభ్యులు గారపాటి.త్రిమూర్తులు, సలాది నాగేశ్వరరావు, వైసీపీ నాయకులు నెక్కంటి బుజ్జి,టీడీపీ నాయకులు జాస్తి.వెంకటేశ్వరరావు, గొడవర్తి నాగేశ్వరరావు పెదపళ్ల సెల్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు గంటా చిట్టి బాబు. కత్తుల రాజు. సెల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

## భారతదేశ ఆణిముత్యం అంబేడ్కర్



అమలాపురం : అమలాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అంబేడ్కర్ 127వ జయంతిని సందర్భంగా అంబేడ్కర్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చీకు రుమెల్లి కిరణ్‌కుమార్ అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన ఎ.పి.బి.సి. కన్వీనర్ కుడుపూడి సూర్యనారాయణరావు, ఆర్.ఎస్.ఎస్. నాయకులు డా॥ గోదాశి గంగరాజు విచ్చేసి అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కుడుపూడి సూర్యనారాయణరావు మాట్లాడుతూ భారతదేశ ఆణిముత్యం డా॥ బాబాసాహెబ్ అంబేడ్కర్ అని అన్నారు. అంబేడ్కర్ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు చీకురుమెల్లి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ దేశంలోని అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషిచేసిన మహనీయుడు అంబేడ్కర్ అని అన్నారు. రాజ్యాంగం ద్వారా అంబేడ్కర్ రూపొందించిన చట్టాలను రాజకీయ పార్టీలు అమలుచేయకుండా నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. అంబేడ్కర్ ఏ వర్గానికి చెందినవారు కాదని ఆయనను అందరివాడుగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ సేవాసమితి ఉపాధ్యక్షులు సంసాని రత్నకుమార్, వాసంశెట్టి చినబాబు, కుడుపూడి త్రినాధ్, పట్నాల వెంకటరమణ, యనమదల కరుణాకర్, కొత్తపల్లి శేఖర్, రాంబాబు, షేక్ ఖాజాబాబు, బజ్జు, నక్కా రోనాల్డ్, ఆర్.ఎస్.ఎస్. నాయకులు సూర్య వాకర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**అంబేద్కర్ 127వ జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, బాపూ ఆనంద్, గంట్యాడ శంకరరావు, రామానంద్ తదితరులు**

# 16వ తేది బంద్‌ను విజయవంతం చేయండి



## మళ్ల విజయ ప్రసాద్ పిలుపు

విశాఖపట్నం: విభజన హామీ అమలకు అఖిపక్షం పిపు మేరకు ఈ నెల 16న జరగనున్న రాష్ట్ర బంద్ లో ప్రజలంతా స్వచ్ఛంధంగా పాల్గోనాలని నగర వైసీపీ అధ్యక్షుడు, విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ శాశనసభ్యుడు మళ్ళ విజయప్రసాద్ పిలుపు నిచ్చారు. ముందుగా పార్టీ కార్యాలయంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి పార్టీ నాయకులంతా ఘనంగా నివాళు అర్పించారు. రాజ్యాంగాన్ని రక్షించండి మహానుభావా! అంటూ మెమోరాండం ను ఆయన విగ్రహానికి సమర్పించారు. పార్టీ నాయకులతో కలిసి నగరంలోని డాబాగార్డెన్స్ ఎల్ఐసి కూడలి వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్ళి అక్కడ ఆయన విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రాన్ని సమర్పించారు. శనివారం నగరంలోని పార్టీ కార్యాయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం జరిగే బంద్‌ను విజయవంతం చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షను కేంద్రానికి తెలియజేయాలనే సంకల్పము ఈ కార్యక్రమానికి అఖిపక్షం పిలుపునిచ్చిందన్నారు. వ్యాపారస్థులు, ఉద్యోగులు విద్యార్థులు అంతా ఈ బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గోనాల్సిన అవసరం ఉందన్నారు. ఆలాగే ప్రత్యేక హోదాపై పోరాడతామని చెబుతున్న ప్రభుత్వం తన తరపున ఈ బంద్‌కు సహకరించాలని ఆయన కోరారు. విద్యాసంస్థలకు సెలవు ప్రకటించాలని ఆయన సూచించారు. బంద్ విజయవంతానికి సహకరించకపోతే అధికార పార్టీ నాటకం మరోసారి బయటపడుతుందని అన్నారు. పైకి ఓ మాట, లోన ఓ మాట చెప్పే అవాటు ఉన్న అధికార పార్టీ ప్రజలను మభ్యపెట్టడానికే హోదా కావాలని అడుగుతోందన్నారు.

విభజన చట్టంలోని అన్ని అంశాను సాధించిందుకు ఎంతటి పోరాటానికైనా తమ పార్టీ సిద్దంగా ఉందని ఆయన మరో సారి స్పష్టం చేశారు.

రాష్ట్రంలో రాజ్యాంగ వ్యతిరేక పాలన సాగుతోందని ఆయన ఆరోపించారు. రాజ్యాంగాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా పార్టీ ఫిరాయింపుదారులకు మంత్రి పదవులు కట్టబెట్టిన చంద్రబాబు పాలనను ఆయన ఎండగట్టారు. అధికార తొాగుదేశం పార్టీకి రాజ్యాంగం అన్న ప్రజాస్వామ్యం అన్న లెక్క లేదని వారు చెప్పిందే వేదంగా పాన సాగిస్తున్నారని అయన ఆరోపించారు. అందుకే మన దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానీయు నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంభేద్కర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నగరంలోని అన్ని చోట్ల రాజ్యంగ పరిరక్షణ దినంగా ఆయన జన్మదినోత్సవాన్ని జరుపుతున్నామన్నారు. రాజ్యాంగాన్ని రక్షించు అంటూ ఆయన విగ్రహాకు మొమోరాండం సమర్పిస్తున్నామన్నారు. ఈ మీడియా సమావేశంలో విశాఖ పార్లమెంట్ అద్యక్షు తె%నాల విజయ కుమార్ , అనకాపల్లి అద్యక్షు అమర్ , సమన్వయ కర్తులు వంశీ , కోలా గురువులు, సత్తి రామకృష్ణా రెడ్డి, నాయుకులు పక్కి దివాకర్ , రవి రెడ్డి , హనోక్,కొయ్య ప్రసాద్ రెడ్డి , జాన్ వెస్లీ , కాంతారావు, బోని శివ రామకృష్ణ ,గరికిన గౌరి, పీతల మూర్తి యాదవ్, రామన్న పాత్రుడు , విజయ్ చందర్ తదితరుంతా పాల్గొన్నారు .



# అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యమే లక్ష్యం

- ఎంపిఎం ట్రస్ట్ ఉచిత వైద్య శిబిరం లక్ష్యం
- సుందర్‌నగర్‌లో ఎన్.టి.ఆర్ వైద్య శిబిరం ప్రారంభం
- ఉచిత వైద్య శిబిరంలో ట్రస్టు ఛైర్మన్ డా॥ మూర్తి



విశాఖపట్నం : రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి శనివారం స్థానిక సుందర్‌నగర్‌లోని 3వ వార్డు సామాజిక భవనంలో ఉచిత వైద్య శిబిరాన్ని డా॥ ఎం.వి.వి.ఎస్. మూర్తి ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా ఎమ్‌పిఎమ్ ట్రస్టు ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు. ఈ శిబిరంలో మూత్రపిండాల సమస్యలు, కడుపులో కణితలు, స్త్రీలసమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. వన్‌టౌన్‌లో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిభిరం ద్వారా స్థానికలలో ఆధికశాతం మంది కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నాట్లు వైద్యలు గుర్తించారు.కంటి పరిక్షల అనంతరం అవసరమైన వారికి ఆపరేషన్లను ఉచితంగా చేయిడం, ఉచితంగా కళ్ళజోళ్ళు అందజేస్తామన్నారు. గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా గురువారం 150 మందికి దంత పరీక్షలు, 150 మందికి కంటి వైద్య పరీక్షలు, 150 మంది స్త్రీ సంబంధిత పరీక్షలు, 200 మంది సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

కార్యక్రమంలో తెలుగుదేశం నాయుకులు నల్లూరి భాస్కరరావు, పైలా నాగేశ్వరరావు, ఒమ్మి సన్యాసిరావు, పోలారావు, ట్రస్ట్ నిర్వాహకులు, ఆళ్ల శ్రీనివాసు, దేవారెడ్డి, దొడ్డి రమణ, పి.వి.రామారెడ్డి, శంకరావు, దొరబాబు, పాండు తదితరులు పాల్గొన్నారు.

# అణగారి వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

## ఏపీఈపీడీసీఎల్ యండీ దొర



విశాఖపట్నం : సామాజిక అస్పృశ్యతపై భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పోరాటం నిరుపమానమని ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ హెచ్.వై. దొర అన్నారు. శనివారం గురుద్వార దరి ఏపీతీపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 127వ జయంతి సందర్భంగా సంస్థ అధికారులు, సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించారు. సంస్థ కార్పొరేట్ కార్యాలయం ప్రాంగణంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి సిఎండీ దొర పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా దొర మాట్లాడుతూ అణగారిన వర్గాల అభివృద్ధికి తన జీవితాన్ని ధారపోసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, ఆర్థికవేత్తగా, రాజకీయ వేత్తగా, న్యాయ శాస్త్ర కోవిడునిగా, స్వాతంత్ర్య సమర యోధునిగా, గొప్ప సంఘం సంస్కర్తగా ఆయన నిర్వర్తించిన పాత్రను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఫైనాన్స్ టివియస్ చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి. రమేష్ ప్రసాద్, సిజిఎంలు పి. నాగేశ్వరరావు, పివివి సత్యనారాయణ, కెఎస్ఎన్ మూర్తి, ఓ. సింహాద్రి, శ్రీను, విజయలలిత, కె. సూర్య భాస్కరరావు, పిఎస్. కుమార్, ఆర్. శ్రీనివాసరావు, జి. శరత్ కుమార్, వైఎస్ఎన్ ప్రసాద్, ఎస్సీ & ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్.సాయిబాబా బహుజన ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. రవీంద్ర, బి.సి. ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పోలాకి శ్రీనివాసరావు మరియు కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# టేబుల్ టెన్నిస్‌లో భారత్‌కు తొలి స్వర్ణం..



న్యూఢిల్లీ: ఆస్ట్రేలియాలోని గోల్డ్‌కోస్ట్ వేదికగా జరుగుతున్న 21వ కామన్వెల్త్ పోటీల్లో భారత్‌కు శనివారం మరో స్వర్ణ పతకం దక్కింది. మహిళల టేబుల్ టెన్నిస్ ఫైనల్స్‌లో మానికా బాత్రా బంగారు పతకం గెలుచుకుంది. మహిళల టేబుల్ టెన్నిస్ సింగిల్స్‌లో భారత్‌కు పసిడి పతకం రావడం ఇదే తొలిసారి కావడం విశేషం. సింగపూర్‌కు చెందిన యూ మేంగ్యూపై మానికా బాత్రా 4-0 తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో పాటు 22 ఏళ్ల ఈ టేబుల్ టెన్నిస్ సంచలనం.. ఉమెన్స్ డబుల్స్ రజత పతకం కోసం ప్రముఖ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి మౌమా దాస్‌తో జతకట్టింది. కాగా మానికా ఆదివారం రజత పతకం కోసం జరిగే మిక్స్‌డ్ డబుల్స్‌లోనూ సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే ఆమె తరపున దేశానికి నాలుగో పతకం దక్కినట్టే.

# ఎవరికి స్వర్ణం దక్కేనో!

## స్వర్ణం కోసం సైనా, సింధు పోటీ







గోల్డ్‌కోస్ట్: కామన్వెల్త్ గేమ్స్‌లో ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. ఆదివారం క్రీడాబిమానులకు పండగే. మహిళల బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో భారత స్టార్ క్రీడాకారిణీలు సైనా నెహ్వాల్, పీవీ సింధు ఫైనల్స్‌కు చేరుకున్నారు. దీంతో ఈ ఇద్దరిలో ఒకరికి స్వర్ణం మరొకరికి రజతం ఖాయమయ్యాయి. కానీ, ఎవరికి ఏ పతకం దక్కుతుందో అని ఇప్పుడు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సెమీఫైనల్లో ఈ ఇద్దరూ తమ ప్రత్యర్థుల్ని మట్టి కరిపించి ఫైనల్‌కు దూసుకెళ్లారు. పురుషుల సింగిల్స్ విభాగంలో ప్రపంచ నంబర్‌వన్, తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ ఫైనల్‌కు చేరుకున్నాడు.

సెమీస్‌లో సైనా 21-14, 18-21, 21-17 తేడాతో స్కాట్లాండ్ క్రీడాకారిణి క్రిస్టీ గిల్‌మోర్‌పై గెలిచి ఫైనల్‌కు దూసుకెళ్లింది. మరో సెమీస్‌లో ఒలిపింక్ పతక విజేత సింధు 21-18, 21-8 తేడాతో కెనడా క్రీడాకారిణిపై విజయం సాధించి ఫైనల్లో అడుగుపెట్టింది. ఇప్పుడు అభిమానుల ఆసక్తి మ్యాచ్ పైనే కాదు మరో వ్యక్తిపై కూడా. ఆయనే కోచ్ పుల్లెల గోపీచంద్. ఆదివారం జరిగే మహిళల సింగిల్స్ ఫైనల్లో గోపీచంద్ ఎవరికి ఏ సలహాలు ఇచ్చి ఎవర్ని గెలిపిస్తాడో చూద్దాం.







# మేరీకోమ్‌కు స్వర్ణం



గోల్డ్‌కోస్ట్: భారత బాక్సింగ్ దిగ్గజం, ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్, రాజ్యసభ సభ్యురాలు మేరీకోమ్ కామన్వెల్త్ గేమ్స్‌లో స్వర్ణం గెలిచారు. మహిళల 48 కేజీల విభాగంలో ఫైనల్లో మేరీకోమ్.. నార్తర్న్ ఐర్లాండ్‌కు చెందిన క్రిస్టినీ ఓహారాపై విజయం సాధించి స్వర్ణ పతకం ముద్దాడారు. కామన్వెల్త్ క్రీడల్లో మేరీకోమ్ పాల్గొనడం ఇదే తొలిసారి. పాల్గొన్న తొలి కామన్వెల్త్ గేమ్స్‌లోనే బంగారు పతకం సాధించడం పట్ల మేరీకోమ్ సంతోషం వ్యక్తం చేశారు.

స్వర్ణం సాధించిన అనంతరం మేరీకోమ్ ట్విటర్ ద్వారా తన సంతోషాన్ని పంచుకున్నారు. కామన్వెల్త్ గేమ్స్‌లో నేను గెలిచిన ఈ బంగారు పతకాన్ని నా ముగ్గురు కుమారులకు అంకితమిస్తున్నాను. నాకు ఫోన్ చేసినప్పుడల్లా వారు ఇంటికి ఎప్పుడొస్తావు అని అడిగేవారు. నా కోచ్‌లకు, సపోర్టింగ్ స్టాఫ్, శాయ్‌కు నా ధన్యవాదాలు అని పేర్కొన్నారు.

మేరీకోమ్ స్వర్ణం సాధించడంతో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మాజీ క్రికెటర్లు వీరేంద్ర సెహ్వాగ్, మహమ్మద్ కైఫ్ ట్విటర్ ద్వారా మేరీకోమ్‌కు అభినందనలు తెలిపారు.



# జావెలిన్ త్రోలో భారత్‌కు తొలి స్వర్ణం...

న్యూఢిల్లీ: తాజా కామన్వెల్త్ పోటీల్లో భారత క్రీడాకారుల పసిడి పతకాల వేట కొనసాగుతోంది. పురుషుల జావెలిల్ త్రో పోటీల్లో భారత అథ్లెట్ నీరజ్ చోప్రా స్వర్ణ పతకం గెలుచుకున్నాడు. సీజన్‌లోనే అత్యుత్తమంగా 86.47 మీటర్ల మేర జావెలిన్ను విసిరి పసిడి పతకం సొంతం చేసుకున్నాడు. కామన్వెల్త్ పోటీల్లో జావెలిన్ త్రోలో భారత్‌కు బంగారు పతకం రావడం ఇదే తొలిసారి. అంతే కాదు... కామన్వెల్త్ అథ్లెటిక్స్ విభాగంలో వ్యక్తిగత ఈవెంట్లకు స్వర్ణ పతకం సాధించిన నాలుగో ఆటగాడిగా నీరజ్ రికార్డు సృష్టించాడు. దీంతో వ్యక్తిగత స్వర్ణ పతకాలను గెలుచుకున్న అథ్లెట్లు మిల్కా సింగ్ (1958-క్రాడిఫ్), కృష్ణ పూనియా (2010-ఢిల్లీ), వికాస్ గౌడ (2014-గ్లాస్గో) సరసన నీరజ్ స్థానం సంపాదించాడు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com



అంబేద్కర్ అందరివాడని ఎల్ఐసి భవనం వద్ద 127వ జయంతి వేడుకల సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పిస్తున్న సిపిఐ నాయకులు



నేటి యువతకు అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాత అని కొనియాడుతూ ఎల్ఐసి భవనం వద్ద అంబేద్కర్ 127వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పిస్తున్న జనసేన నాయకులు



అంబేద్కర్ 127వ జయంతి వేడుకల సందర్భంగా రాష్ట్ర రెల్లి కులాల అభివృద్ధి సంఘం ఉపాధ్యక్షుడు పొడుగు కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిధిగా హాజరైన గణేష్ కుమార్ చేతుల మీదుగా పిల్లలకు పుస్తకాలు, టిఫిన్ బాక్సులు, పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాపూ ఆనంద్, రామానంద్, గంట్యాడ శంకర రావు, తదితర తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## వితంతువులకు నిత్యావసర సరుకుల పంపిణీ

భీమునిపట్నం : మానవసేవ చేసుకుంటే మాధవ సేవ చేసినట్లేనని భీమిలి మాజీ మంత్రి ఆర్.ఎస్.డి.పి.ఎ.ఎన్. రాజు అన్నారు. స్థానిక కృష్ణా కాలనిలో వున్న నవజీవన్ సేవా ఆశ్రమం వారి ఆధ్వర్యంలో 46 మంది వితంతువులుకు నిత్యావసర సరుకుల పంపిణీ చేయడానికి ఆయన వచ్చారు.

# 49వ వార్డు దుర్గానగర్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బూట్లు పంపిణీ



గాజువాక: జీవీయంసీ 49వ వార్డు దుర్గానగర్‌లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శనివారం మల్కాపురం లాఅండ్ఆర్డర్ సి.ఐ. కేశవరావు బూట్లును పంపిణీ చేసారు. వార్డు తెదేపా అధ్యక్షులు మజ్జి సోమేష్ కుమారుడు జ్ఞాపకార్థం ఆయన ఆర్థిక సహాకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేశవరావు పాల్గొని మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తనకు తగ్గట్టుగా, తనకు తోచింది ఇతరులకు సహాయం చేయడంలో ఆత్మతృప్తితో పాటు సంఘంలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన మజ్జిసోమేష్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో విధ్యార్థులు, ఉపాద్యాయులు, తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విభజన హామీలను అమలు కోరుతూ వైకాపా బైక్‌ర్యాలీ



గాజువాక: ఏపీకి ప్రత్యేకహెూదా అమలు చేయాలని కోరుతూ పారిశ్రామిక ప్రాంతంలోని వైకాపా శ్రేణులు బైక్ ర్యాలీని శనివారం నిర్వహించారు. సింథియా నుంచి మల్కాపురం మీదుగా ప్రకాష్‌నగర్ వరకూ ఈ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే, నగరవైకాపా అధ్యక్షులు మళ్ళ విజయప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ ఏపీకి ప్రత్యేక హెూదా , విశాఖకు ప్రత్యేరైల్వే జోన్ వచ్చేవరకు వైకాపా అలుపెరగని పోరాటం చేస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యతిరేక విధానాలవలనే ఏపీ కి ప్రత్యేకహెూదా రాలేదని ధ్వజమెత్తారు. ఏపీ కి ప్రత్యేక హెూదా కోరుతూ అఖిల పక్షం ఆద్వర్యంలో ఈ నెల 16వ తేదీన నిర్వహించు రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు వైకాపా అధ్యక్షులు పి.వి.సురేష్, గుండపునాగేశ్వరరావు, పి.రామ్మోహన్‌రెడ్డి, వైకాపా నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఘనుడని విశాఖ ఎల్ఐసి భవనం వద్ద అంబేద్కర్ 127వ జయంతి వేడుకల సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పిస్తున్న రాష్ట్ర విద్యా శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ హరినారాయణ్, జాయింట్ కలెక్టర్ సృజన



కాంగ్రెస్ పార్టీ నగర కార్యాలయంలో అంబేద్కర్ 127వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ద్రోణంరాజు శ్రీనివాసరావు, పేడాడ రమణి కుమారి, బెహరా భాస్కరరావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎల్ఐసి బిల్డింగ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి బుల్లయ్య కాలేజీ వరకు సిపిఐ(ఎం), ఎస్సీ ఎస్టీ కులాల నాయకులు గారా సూర్యారావు, బొడ్డు కల్యాణ రావు, చలం, సుబ్బారావు, సీతామాణిక్యం, జైరాజు, కదిరి కృష్ణ వెంకటేశ్వరరావు, కొప్పుల వెంకటరావు, పరదేశి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు







గాజువాక: రాజ్యాంగ నిర్మాత, దళితుల ఆశాజ్యోతి, భారత రత్న డా. బి.ఆర్. అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు. శనివారం అంబేద్కర్ 127వ జయంతి సంధర్భంగా పారిశ్రామిక ప్రాంతంలోని పలు వార్డులలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా అంబేద్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సింథియా, శ్రీహరిపురం, గాజువాక, స్టీల్‌ప్లాంట్, కూర్మన్నపాలెం, అక్కిరెడ్డిపాలెం, గంట్యాడ, అగనంపూడి తదితర ప్రాంతాలలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆబడుగు బలహీన వర్గాల అభి వృద్దికి ఆయన చేసినసేవలను భారతదేశం ఎన్నటికీ మరువది అన్నారు. ఈ కార్యక్రమంలో వివిద రాజకీయనాయకులు, వివిద పరి శ్రమల యూనియన్ నాయకులు, దళితులు, బిఎస్సీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కాకతీయ జం.లో....** : ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అషోసియోషన్ ఆద్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ 127వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, వైకాపా సమన్వయ కర్త తిప్పలనాగిరెడ్డి, గాజువాక తెదేపా ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావులు పాల్గొని అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను గుర్తుచేసారు. ఆయన ఆశయ సాధనకు మనమందరం కృషి చేయాలని అన్నారు. అనంతరం పేదలకు చీరలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు మంత్రి రాజశేఖర్, గంట్యాడ గురుమూర్తి, దొమ్మెటి రమణారావు జయలలిత, స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.

**గంట్యాడలో.....** : బాబుజగ్జీన్‌రాంవెల్ఫేర్ అషోసి యోషన్ ఆద్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, గాజువాక తెదేపా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, వైకాపా నాయకులు తిప్పల నాగిరెడ్డి లు పాల్గొని గంట్యాడలోని ప్రధాన కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అయన చేసిన సేవలను కొనియాడారు. అయన అడుగుజాడలలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అషోసియోషన్ ప్రతినిధులు, నాయకులు గంట్యాడ గురుమూర్తి, మంత్రిశంకర నారాయణ, దొమ్మేటి రమణారావు, దళితులు తదితరులు పాల్గొన్నారు. జీవీయంసీ 45-49 వార్డులలోని పలు ప్రాంతాలలో అఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే పి.గణ బాబు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మజ్జి సోమేష్, జోజిబాబు, శీరం పైడిరాజు తదితరులు పాల్గొన్నారు. 47వవార్డులో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలలో వైకాపా నాయకులు పి.వి. సురేష్ పాల్గొని పూల మాలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. 45వ వార్డు ఎకెసి కాలనీలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలలో వార్డు వైకాపా అధ్యక్షులు గుండపు నాగేశ్వరరావు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, వైరాజు గెదెల రమణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## రాజ్యాంగ నేతకు మహానివాళి

విజయనగరం : విజయనగరం రైల్వేస్టేషన్ జంక్షన్‌లో రాజ్యాంగ నేత బి.ఆర్.అంబేద్కర్ 127వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి స్టేషన్ మాస్టర్ ఓంకార్ మౌర్య పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.



గ్రేటర్ విశాఖ 31వ వార్డు రెల్లివీధి ఎన్‌టిఆర్ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఇందులో షుగర్, బిపి సుమారు 300మందికి వ్యాధి నిర్ధారణ చేశారు. కళావతి ఆసుపత్రి అధినేత డాక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు మాజీ కార్పొరేటర్ గోగినేని సాంబశివరావు, కాళి ప్రసాద్, వెంకటరావు, అప్పారావు, రెడ్డి ఎం. రామకృష్ణ, నాగేంద్రరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

